


16వ పేజీలో...

## ఏజెన్సీ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క**

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 23, అక్టోబర్ 2025 16 పేజీలు





# డీసీసీ రేసులో.. ఇద్దరే

- ములుగు జిల్లా డీసీసీ పీఠం ఫైనల్ బరిలో ఇద్దరు.
- అధిష్టానం ఆశీర్వాదం ఎవరికని జిల్లాలో చర్చ...?
- డీసీసీ పీఠంపై కూర్చునేదెవరనీ క్యాడర్లో ఉత్కంఠత..
- పార్టీ సీనియర్ నేత నాగన్నకి అధ్యక్ష పీఠంకై పలువురు మంతనాలు.
- కీలక సమయాల్లో ఓటు బ్యాంకును ఒడిసిపట్టగ-చాణుక్యుడని నాగన్న కిపేరు.
- రాష్ట్రస్థాయి నేతలతో క్రియాశీలక భేటిలో నాగన్న ముందంజ.
- బిసి సామాజిక వర్గ నేత గొల్లపల్లి సేవలకి జిల్లా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు.
- గొల్లపల్లి కే జిల్లా డీసీసీ పగ్గాలని రాష్ట్రస్థాయిలో బీసీ నేతల ప్రచారం.
- డీసీసీ పీఠం గొల్లపల్లికి ఇచ్చి.. సూరపనేని కి ఏదైనా కార్పొరేషన్ పదవి ఇచ్చే ఆలోచనలో అధిష్ఠానం.

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

ములుగు జిల్లా డీసీసీ పీఠం కోసం సీనియర్ నాయకులు, ఆది నుండి పార్టీ కోసం, పార్టీ సంస్థాగత పటిష్టత కోసం అహర్నిశలు కష్టపడ కొందరు నేతలు నిన్న మొన్నటి వరకు విస్తృతంగా డీసీసీ అధ్యక్ష పదవికి పైరవీల పావులు కదిపారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పెట్టిన కొత్త నిబంధనలతో గతంలో డీసీసీ పదవులు చేపట్టిన వారు, రెండోసారి అధ్యక్ష పీఠం చేపట్టడానికి అవకాశం లేదనే మాట ఆశావాహులకు పెద్ద షాక్ ఇచ్చింది. మరోసారి జిల్లాలో పార్టీ పగ్గాలు

2లో..




2లో..

# ఏసీబీ అధికారులమంటూ.. కుచ్చుటోపీ

- మోసపోయిన వరంగల్ ఆర్టీయే అధికారులు
- లక్షల్లో ముడుపులు అప్ప చెప్పినట్టు సమాచారం
- నిజాయితీ పరులైతే లంచాలు ఎందుకు ఇచ్చారు
- చర్చనీయాంశంగా మారిన ఆర్టీయే అధికారుల తీరు

వరంగల్ క్రైం అక్టోబర్ 22 ప్రభాతవార్త

వరంగల్ ఆర్టిఎ అధికారులు నకిలీ ఎసిబి అధికారులం చేతిలో మోసపోయిన ఘటన జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. లక్షల్లో నగదు ముట్టచెప్పినట్టు జోరుగా ప్రచారం సాగుతుంది. విడతలవారిగా వివిధ ఫోన్ నెంబర్లకు పది లక్షల ఇరవై వెయ్యిల రూపాయలు ఆన్లైన్ ద్వారా సమర్పించినట్లు సమాచారం. ప్రభుత్వ ఉద్యోగం చేసే వీరు ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు సమర్పించడం తో వరంగల్ నగర ప్రజలు ఒక్కసారిగా కంగుతిన్నారు. పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు వరంగల్ అర్టిఎ లో ఎమ్ వి ఐ గా ఉద్యోగం నిర్వహిస్తున్న తుమ్మల జయపాల్ రెడ్డి అనే అధికారి తెలియని ఫోన్ నెంబర్ నుండి ఫోన్ చేసి బెదిరించి లక్షల్లో పైసలు వసులు చేశారని బుదవారం






2లో..

# మేడారం రహదారుల అభివృద్ధికి సీఎం వరాల జల్లు

- సీఎంను కదిలించిన "సీఎం రాకతో రహదారులకు మహర్దశ పట్టేనా...?"అనే కథనం
- ప్రభాత వార్త కథనాలకి సీఎం స్పందన
- 4 వరుసలుగా మేడారం రోడ్ల విస్తరణకి గ్రీన్ సిగ్నల్ మేడారం రోడ్ల అభివృద్ధికి రూ.91 కోట్ల నిధులు
- సులువుగా అమ్మల దర్శనానికి మార్గం సుగమం
- అత్యవసర పరిస్థితులలో అధికారుల సేవలు వేగవంతం
- డిసెంబర్ 31లోపు రోడ్ల విస్తరణ పూర్తి చేయాలని లక్ష్యం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 23 మేడారంలో పర్యటించారు. ఈ పర్యటనకు ముందు రోజు అయిన సెప్టెంబర్ 22వ తేదీన ప్రభాతవార్త దినపత్రికలో పతాక శీర్షికలో "సీఎం రాకతో రహదారులకు మహర్దశ పట్టేనా...?"అని

## డీసీసీ రేసులో ఇద్దరే...

**(మొదటి పేజీ తరువాయి..)**

చేపట్టాలని భావిస్తున్న నేతలకు అధిష్టానం పెట్టిన నిబంధనలతో వారికి చుక్కెదురయింది. ఈ వడపోతలో ములుగు జిల్లా డీసీసీ అధ్యక్ష పీఠం రేసులో సూరపునేని నాగేశ్వరరావు, గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ఇద్దరి మధ్యనే స్నేహపూర్వక తీవ్ర పోటీ నెలకొంది.

**ములుగు జిల్లా పీఠం ఫైనల్ బరిలో ఇద్దరు.**

ఈ క్రమంలో అధిష్టానం ఎటువంటి లాభా పేక్ష లేకుండా క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు సర్వం ఒడ్డి ప్రజలలో మంచి గుర్తింపు పొంది, అనేక రాజకీయ ఆటుపోట్లని సమర్థవంతంగా ఎదుర్కొంటు నిత్యం ప్రజలతో మమేకమై ఉంటున్న బిసి(గౌడ)సామాజిక వర్గానికి చెందిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కమ్మ సామాజిక వర్గానికి చెందిన సూరపనేని నాగేశ్వరరావులలో ఒకరికి డీసీసీ పగ్గాలు అందించేందుకు అధిష్టానం సిద్ధమైందని సమాచారం.

**సూరపునేని కి అవకాశం దక్కేనా...**

సూరపనేని నాగేశ్వరరావు అనేక సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని, క్లిష్ట పరిస్థితులలో పార్టీని ఒడ్డెక్కించి అనేక సందర్భాలలో ట్రబుల్ షూటర్ గా పేరుపొందాడు. కార్యకర్తలకు, అభిమానులకు చల్వాయి నాగన్నగా సుపరిచితుడైన ఇతను కూడా ములుగు జిల్లా డిసిసి అధ్యక్ష పీఠం ఆశిస్తున్నాడు. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు డిసిసి బరిలో ప్రస్తుత అధ్యక్షుడు పైడాకుల అశోక్ పేరుతో పాటు సూరపనేని నాగేశ్వరరావు పేరు కూడా వినబడింది. ఈ క్రమంలో అధిష్టానం పైడాకుల అశోక్ వైపు మొగ్గుచూపి సూరపనేని నాగేశ్వరరావుకి మొండి చేయి ఇచ్చిందనే ప్రచారం కూడా అప్పట్లో జరిగింది. ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతూ, బలమైన కమ్మ సామాజిక వర్గం అండ కలిగిన సూరపనేని డిసిసి అధ్యక్ష పదవికి సమర్థుడని కార్యకర్తల మనోగతం. సూరపనేని నాగేశ్వరరావు కి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులు కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేరు ఉంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తెలంగాణలో తెలుగుదేశం పార్టీ కనుమరుగయింది. ఆ పార్టీలోని ప్రముఖ నాయకులు అనేకమంది కారు ఎక్కారు. ఈ క్రమంలో వివిధ ఎన్నికలలో కమ్మ సామాజిక వర్గం టిడిపి ఓటు బ్యాంకును కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మలచడంలో అనేకసార్లు తన చాణక్యతను ప్రదర్శించి కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు చేర్చిన సామర్థ్యడని పేరు ఉంది.

**డీసీసీ అధ్యక్ష పీఠం బరిలో గొల్లపల్లి రాజేందర్ ఆశలు సజీవం...**

ములుగు జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులుగా కొనసాగుతున్న గొల్లపల్లి రాజేందర్ గౌడ్ కిజిల్లాలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రజలతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. రాష్ట్రస్థాయిలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లాంటి నేతలతో నిత్యం రాజేందర్ గౌడ్ టచ్ లో ఉంటారని వినికిడి. ములుగు మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన గొల్లపల్లి కాంగ్రెస్ పార్టీకి వీర విధేయుడుగా మంత్రి పోరిక జగన్ నాయక్ కాలం నుండి పార్టీలో ఉంటూ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ బలపడటానికి విశేష కృషి చేశారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడిగా జిల్లా రైతాంగానికి అత్యంత సన్నిహితుడుగా ఉన్నాడు. రెండు పర్యాయాలు మంత్రి సీతక్క గెలుపులో, ప్రస్తుత ఎంపీ బలరాం నాయక్ గెలుపులో క్రియాశీలకంగా వ్యవహరించిన గొల్లపల్లి కి అధిష్టానం దృష్టిలో మంచి పేరు ఉంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా బీసీ రిజర్వేషన్ నినాదం అన్ని పార్టీలు జపిస్తున్నాయి. ఈ క్రమంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన గొల్లపల్లి రాజేందర్ గౌడ్ కే డీసీసీ అధ్యక్ష పగ్గాలు అప్పజెప్పేందుకు అధిష్టానం సుముఖంగా ఉన్నట్టు వినికిడి. అదే జరిగితే పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడిగా ఉంటూ, పార్టీ గెలుపులో అనేకసార్లు క్రియాశీలకంగా వ్యవహరించి డీసీసీ అధ్యక్ష పదవిని ఆశిస్తున్న సూరపనేని. నాగేశ్వర రావుకి ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని అధిష్టానం ఆలోచిస్తుందని సమాచారం. సూరపనేని కి గతంలో కార్పొరేషన్ పదవి ఏదైనా ఇస్తామన్న మంత్రి హామీ కూడా ఉంది.

**రాష్ట్ర అధిష్టానం నిర్ణయమే కీలకమా...**

డీసీసీ అధ్యక్ష పగ్గాలు ఎవరు చేతిలో పెట్టాలనే నిర్ణయం పై అధిష్టానం ఎంపికే ఫైనల్. అయితే సమర్థుడైన నాయకుడికి జిల్లా డీసీసీ పగ్గాలు అప్పజెప్పి మిగిలిన నేతలకు జిల్లాలో కీలక పదవి, లేకపోతే ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ పదవి కట్టబెట్టే యోచనలో అధిష్టానం ఉందని తెలుస్తోంది. గొల్లపల్లి రాజేందర్ గౌడ్, సూరపనేని నాగేశ్వరరావు ఇద్దరూ సమవుజ్జీలే అయినప్పటికీఈసారి డీసీసీ పీఠం పై కూర్చునే నేత అన్ని వర్గాలను సమన్వయపరచుకుంటూ, పదునైన రాజకీయ వ్యూహాలతో ఓటు బ్యాంకును పదిలంగా ఉంచుకుంటూ ముందుకు నడుస్తూ, అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడిన ఆశా వాహులకి పార్టీలో సముచిత స్థానం కల్పించి, మూడోసారి మంత్రి సీతక్కను తెలంగాణ రాష్ట్రంలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలబెట్టి, అఖండ మెజారిటీ సాధింపు దిశగా క్రియాశీలక పాత్ర పోషించాలని పార్టీ కార్యకర్తలు కోరుకుంటున్నారు.

## మెల్బోర్న్ ఎయిర్‌పోర్ట్‌లో మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం

మంథని ప్రభాతవార్త:



యాస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025లో పాల్గొనడానికి ఆస్ట్రేలియా వెళ్లిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు తెలుగువారు ఘన స్వాగతం పలికారు. బుధవారం తెల్లవారుజామునమెల్బోర్న్ ఎయిర్‌పోర్ట్ కు చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించిన మోనాష్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ అపర్ణ మోహన్ యేలిశెట్టి, అఖిల్ రెడ్డి పెండ్రి, మేడగొని హరితో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు తెలుగు సంఘ ప్రతినిధులు ఉన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంత్రి శ్రీధర్ బాబు గారికి ఘన స్వాగతము పలికారు.

## పుట్టపాక గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు సూచన మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆదేశానుసారం మంథని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో మంథని మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షునిగా రేపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కన్నూరి జగదీష్, ప్రధాన కార్యదర్శి ఐలి సతీష్, కార్యదర్శి ఇల్లుటం శివమణి, కోశాధికారి కన్నూరి సదయ్యా, అధికార ప్రతినిధి కల్వల యశ్వంత్, ప్రచార కమిటీ కన్వీనర్ ఎండి ఫయాజ్ కార్యవర్గ సభ్యులు, రొడ్డ నరేష్ కన్నూరి సాయి కుమార్, పవన్ కళ్యాణ్, బాబు, మునిగళ్ళ ప్రదీప్, కన్నూరి సుదర్శన్, రొడ్డ రాము, వెంకటేష్, ఆవుల సంపత్, మామిడి ఆదిత్య, చట్లపల్లి మణిదీప్, కొండపర్తి రాజేందర్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు ఐలి శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు వాట్లపల్లి సంతోష్, ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రావణ్, నాయకులు కాల్వల రాజేశం, పొరెడ్డి తిరుపతి రెడ్డి, కన్నూరి రాజబాబు, శ్రీనివాస్, మిట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం రహదారుల అభివృద్ధికి సీఎం వరాల జల్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

జిల్లాలోని రోడ్ల స్థితిగతులపై వచ్చిన కథనా నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మెరుగైన రహదారుల ప్రాముఖ్యతను వివరిస్తూ, రోడ్ల దుస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని ఆ కథనంలో ప్రభాతవార్త తెలిపింది. మేడారం జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యమే ముఖ్యమని, మేడారం జాతర విజయ వంతంలో ప్రధాన రహదారులే కీలకపాత్ర అని, భక్తులకు సౌకర్యమంతమైన రహదారుల నిర్మాణం చేపట్టడమే ప్రభుత్వ ముందున్న లక్ష్యమని ప్రభాత వార్త ముందే చెప్పింది. 4 వరుసలుగా మేడారం రోడ్ల విస్తరణకి గ్రీన్ సిగ్నల్. రోడ్లు భవనాల శాఖ.. మేడారం జాతర కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం కోసం రోడ్ల అభివృద్ధి చేపట్టింది. ఇందుకోసం రూ. 91 కోట్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తంలో రూ. 12 కోట్లతో ఇల్లందు, పాకాల మధ్య ఉన్న రెండు లైన్ల రోడ్డును 4 లైన్లుగా విస్తరించనున్నారు. అలానే తాడ్వాయి, నార్లాపూర్ మధ్య ఉన్న 4 లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ బ్రిడ్జిలు నిర్మిస్తారు. భూపాలపల్లి, పస్రా రోడ్డుపై మొట్లగూడెం దగ్గర ఒక మైనర్ బ్రిడ్జిని, లోలెవల్ కాజ్‌వేను హైలెవల్ బ్రిడ్జిలుగా మార్చనున్నారుఆర్టీసీ బస్టాండ్ నుంచి జంపన్నవాగు మీదుగా స్థూపం వరకు ఉన్న రెండు వరుసల రోడ్డును నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. అలానే లోలెవల్ వంతెనల స్థానంలో హైలెవల్ వంతెనలు నిర్మింబో తున్నారు. ఈ పనులన్నీ మరో రెండు నెలల్లో అనగా ఈ సంవత్సరం డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. జాతర జరిగే నాలుగు రోజులలో సుమారు 3 కిలోమీటర్ల వరకు రోడ్డు మీద భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ రోడ్డు రెండు వరుసలుగా ఉండటం, మధ్యలో డివైడర్లు లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. దీంతో వీఐపీ వాహనాలు, అంబులెన్స్‌లు, పోలీసు వెహికల్స్ కూడా సులభంగా వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. భవిష్యత్ అవసరాల దృష్టిలో పెట్టుకుని రోడ్డుకు ఇరువైపులా రెండు మీటర్ల వెడల్పుతో మురుగు కాలువలు కూడా నిర్మించనున్నారు. ఈ పనుల కోసం రూ. 27.5 కోట్లు కేటాయించారు. అలానే మేడారం సెంట్రల్ లైటింగ్ కోసం కూడా భారీగా నిధులు కేటాయిస్తూ. రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులన్నింటికీ ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ సంవత్సరం డిసెంబర్ 31 నాటికి ఈ అభివృద్ధి పనులన్నీ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆదేశించినట్లు సమాచారం. రహదారుల అభివృద్ధి, విస్తరణ పై సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించడంతో మేడారం వచ్చే భక్తులకి రహదారి వెతలు తీరినట్టే..

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

**పోత్కపల్లిలో ఓపెన్ హౌస్ నిర్వహించిన ఎస్సై రమేష్**

ఓదెల, ప్రభాతవార్త:

పోలీసు శాఖలో తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల స్మార కార్థంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 నుండి అక్టోబర్ 21 వరకు పోలీసు అమరవీరుల వారోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమం నిర్వహించ బడుతుంది. ఇందులో భాగంగా, పోలీసు శాఖపై విద్యార్థులకు అలాగే ప్రజల్లో అవగాహన పెంచే ఉద్దేశ్యంతో ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై దీకొండ రమేష్ ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ స్వయంగా పిల్లలకు ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న విధులు, పోలీసు చట్టాల గురించి, డయల్ 100, షీ టీమ్స్, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాల గురించి, పోలీస్ శాఖ యొక్క విధులు, బాధ్యతలు, అందుబాటులో ఉన్న సేవలు, అలాగే సాంకతిక పరికరాల గూర్చి వివరించారు.

## ఏసిబి అధికారులంటూ కుచ్చు టోపీ

**(మొదటి పేజీ తరువాయి..)**

మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. తాను పిటిషన్ లో తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల పదిహేను తారీకు రోజున తెలియని ఒక పోన్ నెంబర్ నుండి పోన్ చేసి నేను ఏసిబి డిపార్ట్మెంట్ కు సంబంధించిన డిఎస్పీ ని మాట్లాడుతున్నానని చెప్పి బెదిరించి మీ అవినీతి, అక్రమాలు బయట పెడుతా అలా చెయ్యవద్దు అంటే పది లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో భయపడి వారు తెలిపిన పోన్ నెంబర్లకు పది లక్షల ఇరవై వెయ్యిల రూపాయలు ఆన్లైన్ లో పంపడం జరిగిందని తెలిపారు. ఇది అంత ఆన్లైన్ లో మోసపోయానని తెలుసుకునే వరకు ఆరు రోజులు పట్టింది అన్నారు. నన్ను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఆ డబ్బు ఎక్కడిది..**

ఎవరో తెలియని వ్యక్తి బెదిరించి పది లక్షల రూపాయలు ఇవ్వమంటే ఎలా ఇస్తారని నగ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నీ అవినీతి అక్రమాలపై కంప్లైంట్ వచ్చింది మీ మీద ఎంక్వయిరీ చేసి చర్యలు తీసుకుంటామని లేకుంటే పైసలు పంపాలని బెదిరిస్తే ఎలా భయపడిపోతారని అంటున్నారు. ఏ తప్పు చేయనప్పుడు ఎందుకు భయపడాలని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ ఫోన్ చేసింది నిజమైన ఏసీబీ వారు అయితే డబ్బులు సమర్పించుకుని ఊరుకునే వారాని నిజమైన ఏసీబీలు కాదని తెలుసుకొని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఏదో 10 లక్షలు పంపకముందుకే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయొచ్చు కదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంటే అవినీతి అక్రమాలు బయటపెడతానంటే అసలు వారితో ఒక లెక్క నకిలీ వారైతే ఇంకో లెక్కనా అని నగర ప్రజలు మండిపడుతున్నారు. అక్రమాల అవినీతులు పక్కా లెక్క తెలియాలంటే ఏసీబీ కాకుండా అసలే ఈ ఉద్యోగుల వెనుక ఏం జరుగుతుందో ఆ పైసలు లెక్క తీయాలని నగర ప్రజలు ఏసీబీ అధికారులను కోరుతున్నారు.

## నేడు ఉపాధిహామీ 17వ సామాజిక తనిఖీలు

*బచ్చన్నపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :*

ఈ నెల 18వ తేదీన జరగవలసిన ఉపాధిహామీ 17వ సామాజిక తనిఖీలు బిసి బంద్ కారణంగా వాయిదా పడిందని, కావున నేడు గురువారం నిర్వహించనున్నట్లు ఎపివో కృష్ణ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై జరిగిన సమీక్ష, తనిఖీలలో పనుల వివరాలు, కూలీల హాజరు తదితర అంశాలపై అధికారులు సమీక్షిస్తారన్నారు. ఈ సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధి హామీ పనులకు సంబంధించిన నివేదికలను పరిశీలించారు. తద్వారా పథకం అమలుతీరును సమీక్షిస్తారని,గతంలో చేపట్టిన ఉపాధి హామీ పనుల వివరాలను అధికారులు వివరిస్తారన్నారు. పనుల్లో జరిగిన తప్పిదాలను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు ఈ తనిఖీలు దోహదపడ్డాయని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందచేత

*నర్మెట, అక్టోబరు 22 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రానికి చెందిన పాల వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా, మృతుడి కుటుంబ సభ్యులను



పరామర్శించిన 1992 సంవత్సరం బ్యాచ్ పూర్వ విద్యార్థులు మృతుని తల్లి గాలెమ్మకు రూ.40వేలు ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో, కనకయ్య, కిష్టయ్య, విజయ్, ప్రభాకర్, అనిల్‌రెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి, రాజయ్య, భూపాల్, రమేష్, ప్రసాద్, నవీన్, ప్రవీణ్, గట్టయ్య, శంకర్, సునీత, రత్నమాల, విజయలక్ష్మీ, గీత, సుజాత, తదితరులు పరామర్శించారు.

## కొమురం భీం స్ఫూర్తితో ఉద్యమించాలి.

**కొమురం బీమ్ 124 జయంతి వేడుకలలోఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి.**

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవా*

క్తొమరం భీమ్ 124వ జయంతి వేడుకలు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల.రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మేడారం మ్యూజియంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆదివాసీ సంఘాల నాయకులు నివాళులర్పించారు.ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు.ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి మాట్లాడారు.కొమరం భీం 124 జయంతి సమావేశంలో ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు.కొమురం భీమ్ జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు.జోడేఘాట్ ప్రాంతంలో ఆయన ఉద్యమానికి కేంద్రంగా ఉండేదని,నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గోండు వీరుడు కొమురం భీమ్ అన్నారు.కొమురం బీమ్ ఆశయాలతో ఉద్యమాలు చేయాలనీ కొప్పుల రవి పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేసి చట్ట రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన భోజరావు,కుర్సం రవి, చర్ప దిగంబర్ ,సిద్దబోయిన స్వామి,పూజారి అరుణ్ ,రానా రమేష్,అర్జున్ పిరెలా ,వినోద్, సొలం లవ కుమార్, చర్ప రవీందర్ నేతాజీ , ఆలం శ్రీనివాస్, వట్టం సురేష్, సమ్మారావు ,ప్రవీణ్ ,గొంది.సాంబశివరాజు,తుడుందెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిని కాపాడాలి..

**స్థానిక తాహసిల్దార్ కి వినతి పత్రం అందజేత**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి.**

*గోవిందరావుపేట ప్రభాతవా*

ప్రభుత్వ భూమిని కాపాడాలని,బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండలంలోని చల్వాయి గ్రామంలోని 124/1/ఎ గల ప్రభుత్వ భూమిలో కొంతమంది భూ అక్రమన దారులు 50 ఎకరాలు అక్రమంగా స్వాధీనం చేసుకుని కబ్జా చేసుకోవడం జరిగింది. దీనిపై అనేకమంది పేద ప్రజలు 1966 నుండి కాస్తులో ఉన్నప్పటికీ వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారిని భూమ్మీదకి రానివ్వకుండా భూకబ్జాకీ పాల్పడడం జరిగింది. ప్రభుత్వ భూమిని ఇద్దరు వ్యక్తులు 50 ఎకరాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది వీరేగాక ప్రభుత్వ భూమిలో ఆ ప్రాంతంలో అనేకమంది ధనిక రైతులు భూకబ్జా కీ పాల్పడడం జరిగింది కావున ఇట్టి భూములపై విచారణ జరిపించి చల్వాయి గ్రామంలో ఈ భూములు పేదలకు చెందే విధంగా చేయాలని సిపిఎం పార్టీ తుమ్మల వెంకట్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వర్గ సభ్యుడు డిమాండ్ చేయటం జరిగింది. విషయంపై తాహసిల్దార్, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోనట్టయితే ప్రత్యక్ష పోరాటాలకు దిగి పేద ప్రజలతో భూఆక్రమణ చేస్తామని హెచ్చరించడం జరిగింది .గతంలో ఈ భూమి విషయంలో తగాదా గొడవ అయితే పోలీసు వారు ఎమ్మార్వో ఆఫీస్ లోఇరు పక్షాలను బైండోవర్ చేయగా ఇరుపక్షాలను ఆరు నెలల పాటు భూమి మీదకు వెళ్ళవద్దని వెళ్లిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పగా పేదలూ భూమ్మీదకి వెళ్లలేదు కానీ ధనిక రైతులు మాత్రం దర్జాగా భూమి మీదకు వెళ్లి కాస్తూ చేసుకుంటూ పేదలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఈ భూమిపై ధనిక రైతులపై చర్యలు తీసుకోవాలని, బుధవారం నాడు గోవిందరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం బుధవారం నాడుముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు పొదిల చిట్టిబాబు. మండల కమిటీ సభ్యుడు కన్నోజు సదానందం, మరియు రైతులు వెంకటస్వామి, రమేష్ ,నలిని, రజిని ,హరీష్ సుభద్ర, అన్నం రెడ్డి రైతులు పాల్గొన్నారు.ప్రభాత వార్త ప్రతినిధి తాహసిల్దార్ వివరణ కోరగా 2019 వ సంవత్సరం నుంచి (124/1/ఏ)గల సర్వే నెంబర్ భూమి వివాదంలో ఉందన్నారు. 2025 వ సంవత్సరం మార్చి నెల లో ఇరు వర్గాల ను బైండ్ ఓవర్ చేయడం కూడా జరిగిందని తాహసిల్దార్ అన్నారు. ఈ భూమివివాదం తేలే వరకు , ఎవరు కూడా ఈ భూమిలో పంట సాగు చేయకూడదని, వెళ్లిన వారిపై కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,ఈ భూమి గురించి, బుధవారం నాడు, ఇరువర్గాల నుంచి భూమికి సంబంధించిన పత్రాలు, తాహసిల్దార్ కార్యాలనికి తీసుకురావాలని, పూర్తిస్థాయిలో రికార్డులను పరిశీలిస్తున్నామన్నారు. ఈ నెల చివరి వరకు విచారణ చేసి, జిల్లా కలెక్టర్ కి పంపించడం జరుగుతుందని తాహసిల్దార్ చరవాణిలో తెలిపారు






## పురుగుమందు తాగి వ్యక్తి మృతి :. చిర్ర రమేష్ బాబు

*నెల్లికుదురు,అక్టోబర్ 22,ప్రభాతావా*

మ్తండలంలోని రామన్నగూడెం గ్రామంలో పురుగుమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ చిర్ర



రమేష్ బాబు విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....ఆకుతోట యాకలక్ష్మి ౖ భర్త సోమయ్య రామన్నగూడెం ఇచ్చిన ఫిర్యాదు ప్రకారము తన కొడుకైన ఆకుతోట సురేష్ (33 ) వృత్తి వ్యవసాయం,అదే గ్రామం రామన్నగూడెంనకు చెందిన పాశం యాకయ్య,పాశం యాదయ్యలు నా కొడుకును అసభ్యకరమైన పదాలతో దూషించడం వలన అవమానం భరించలేక ఈ నెల 20న గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ నేడు 22న ఉదయం చనిపోయాడని, సదరు వ్యక్తులు మా కొడుకును అవమానించడంతో అవమానం తట్టుకోలేక పురుగుల మందు తాగినట్లుగా ఫిర్యాదు ఇవ్వగా ఇద్దరిపై కేసు నమోదు చేసునట్లు ఎస్ఐ తెలిపారు.

## భారీ ట్యాంకర్ - ద్విచక్ర వాహనం ఢీ..

**- ఘటనలో ఒకరుమృతి.. మరొకరికి తీవ్రగాయాలు**

*బచ్చన్నపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట - కొలనుపాక ప్రధాన రహదారిపై పోచన్నపేట -కొలనుపాక బార్డర్ లోని మూలమలుపువద్ద భారీ ట్యాంకర్ లారీ - ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందగా, మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. సంఘటనకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు



తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం సాయంత్రం టీఎస్ 27ఏ 8662 నంబరుగల పల్సర్‌బైక్‌పై వెళ్లుతున్న బండనాగారం గ్రామానికి చెందిన నల్ల రాజేందర్‌రెడ్డి (23), బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన ఈదులకంటి రమేష్‌రెడ్డి (24) లు బచ్చన్నపేట వైపునుంచి కొలనుపాక వైపు వస్తుండగా ఈక్రమంలో వేగంగా వస్తున్న ఎంహెచ్ 46 ఎఆర్ 2888 నంబరుగల ట్యాంకర్ ద్విచక్రవాహనంను ఢీకొట్టడంతో ప్రమాదంలో నల్ల రాజేందర్‌రెడ్డి సంఘటన స్థలంలోనే దుర్మరణం చెందగా, ఈదులకంటి రమేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటనను స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఎస్ఐ హమీద్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని రమేష్‌రెడ్డిని చికిత్సనిమిత్తం జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా, ట్యాంకర్ డ్రైవర్ పరారీలో ఉన్నాడని, సంఘటనపై ఎస్ఐ హమీద్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండల కేంద్రములో స్వేరో ఆవిర్భావం సంబర్భంగా జెండా ఆవిష్కరణ.

**స్కూల్, కాలేజి విద్యార్థులకు ఎస్సై రైటింగ్ పోటీలు...**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 22 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో స్వేరో ఆవిర్భావం, మరియు ఎస్ ఆర్ సెంకరణ్ జయంత్ సందర్బంగా బుధవారం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం కస్తూరిబా పాఠశాల జెడ్పిఎస్ఎస్ స్కూల్, పిండిపోలు జూనియర్ కాలేజిలలోని విద్యార్థులకు ఎస్సై రైటింగ్ జరిపించి, గెలుపొందిన విద్యార్థులకు మొదటి బహుమతి, రెండో బ హుమతి, మూడో బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐలపోంగు వెంకన్న, రమణ,గదారి వెంకన్న నాగేందర్, భూపాలం విజయలక్ష్మి ౖ, స్వరూప, పోలేపంగ్ వెంకన్న రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.




# కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు

**17న నందీశ్వరునికి అభిషేక పూజ**

**ఆలయంలో ప్రతిరోజు**

**రుద్రాభిషేకం కుంకుమార్చన**

మహాదేవపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఈనెల 22 నుండి నవంబర్ 20 వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ఆలయ అధికారులు తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు ఉదయం 6:30 నుండి మధ్యాహ్నం1:30 వరకు అదేవిధంగా సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు రుద్రాభిషేకం, ఇట్టి సమయాలలో కుంకుమార్చన కార్యక్రమాలు




నిర్వహించబడతాయని, వారు తెలిపారు. వైకుంఠ చతుర్దశి రోజున సాయంత్రం 6 గంటలకు దేవాలయంలో సామూహిక సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు దేవస్థానం వారి నుండి మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె ఉచితంగా సరఫరా చేయబడతాయని అధికారులు తెలిపారు. నవంబర్ 4న వైకుంఠ చతుర్దశి సందర్భంగా రాత్రి 8 గంటల నుండి 11 వరకు భజన, ప్రవచన కార్యక్రమం స్వామివార్లకు క్షీ రాభిషేకం అదేవిధంగా లింగోద్భవ పూజలు నిర్వహించబడ తాయని అన్నారు. పౌర్ణమి రోజున దేవాలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు, జ్వాలతోరణం అదేవిధంగా ప్రతిరోజు గోదావరి హారతి నిర్వహించబడతాయని, బహుళ త్రయోదశి సోమవారం రోజున ప్రదోషకాలంలో సాయంత్రం 6 గంటలకు నందీశ్వరునికి ప్రత్యేక అభిషేకం అలంకరణ చేయడం జరుగుతుందని, శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుణ్య పునీతులు కాగలరని ఆలయ ఈవో ఎస్.మహేష్ ప్రకటనలో పేర్కొన్నారు.

## గుడుంబా పట్టివేత

మహాదేవపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కొక్కు అశోక్ అనే వ్యక్తి వద్ద 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

## చెరువు కట్ట మరమ్మత్తు పనులు ప్రారంభం

**ఏఎమ్మార్ ప్రతినిధులకు కృతజ్ఞతలు**

**తెలిపిన రైతులు గ్రామస్తులు**

మల్హార్ రావు, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ఊర చెరువు కట్టను అభివృద్ధి చేసి రైతులకు ప్రజలకు అందుబాటులోకి గత కొద్ది రోజుల క్రితం గ్రామానికి చెందిన పలువురు రైతులు స్థానికంగా బొగ్గు గనులు నిర్వహిస్తున్న ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంపై స్పందించిన వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి చెరువు కట్ట మరమ్మత్తు పనులు వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. దీనితో రెండు రోజుల నుండి చెరువు కట్ట పై ఉన్న తుమ్మ చెట్లను తొలగించారు. కట్టపై రోడ్డు వెడల్పు కార్యక్రమం ప్రారంభించనున్నారు. పనులు వేగంగా చేపట్టడం పట్ల గ్రామస్తులు, రైతులు ఏఎమ్మార్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. వర్క్ ఇన్స్పెక్టర్ , సూపర్వైజర్లు బబ్బిలి నరేష్, నరేశ్ , నవీన్ ఉన్నారు.



## క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేసిన డాక్టర్ రఫీ

మహాముత్తారం, అక్టోబర్ 22, ప్రభాత వార్త

మలహర్ రావు మండలం వల్లెం కుంట టోర్నమెంట్ ఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో మహా ముత్తారం మండలం బాపు 11 టీం కి స్పాన్సర్ రఫీ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెర్సీలు స్పాన్సర్ చేయడం జరిగింది. రాయల్ ఐకాన్ బాపు 11 టీం మధ్య హోరాహోరీ పోటీలో బాపు 11 ఘన విజయం సాధించింది. మాన్ ఆఫ్ ద మ్యాచ్ తిరుపతికి అందించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, డాక్టర్ రఫీ, నవీన్ నాయక్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కెప్టెన్ బాపు, మధుకర్ గౌడ్, కోటి, రాజేందర్, నగేష్, మహిపాల్, తిరుపతి, క్రాంతి, బోడదేవ్, రమేష్, రాజశేఖర్, మహేందర్, పాల్గొన్నారు.



## ఎస్ జీఎఫ్ ఐ జాతీయ స్థాయి పోటీలకు కాటారం ట్రైబల్ వెల్ఫేర్ క్రీడాకారుడు

కాటారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఈనెల 16 నుండి 18 వరకు హైదరాబాద్ లోని పటాన్ చెరువులో జరిగినటువంటి 69వ ఎస్ జిఎఫ్ రాష్ట్రస్థాయి యు/17 ఇయర్స్ వాలీబాల్ టోర్నమెంట్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా ద్వితీయ స్థానంలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు. అందులో కాటారం ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం క్రీడాకారుడు సున్నం చరణ్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని, భూపాలపల్లి ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జైపాల్, భూపాలపల్లి జిల్లా సంఘం అధ్యక్షులు రమేష్, కాటారం జోన్ సెక్రెటరీ విజయలక్షి ్మ, మండలం కన్వీనర్ రాధా తెలిపారు. ఈ ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపల్ హరిగొప్పుల రాజేందర్, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, పిడి మహేందర్, పిఇటీ మంతెన శ్రీనివాస్, కోచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**సింగారం యువజన అధ్యక్షునిగా గుంటి రాజేందర్**

మహాముత్తారం, అక్టోబర్ 22, ప్రభాత వార్త



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్ ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం సింగారం గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అధ్యక్షునిగా గుంటి రాజేందర్, ఉపాధ్యక్షునిగా జనగాం జగన్, ప్రధాన కార్యదర్శిగా భూషణ వేణి రాజు, కార్యదర్శిగా కండల రాజ ప్రతాప్, కోశాధికారిగా నాయుడు రఘు, అధికార ప్రతినిధిగా నల్ల మో క్కు మోహన్, ప్రచార కమిటీ కన్వీనర్ గా జనగాం రాములను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సింగారం మాజీ సర్పంచ్ మొక్క నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సమ్మయ్య, పేగడపల్లి ఇదిరమ్మ కమిటీ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, నాయకులు భాస్కర్ నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు కలవచర్ల రజాకర్, మారుపాక రాజేంద్రప్రసాద్, కొండగొర్ల అశోక్, వావిళ్ళ రవీందర్, మొక్క సాయి, జనగాం బన్నీ, మొక్క సమ్మయ్య, నల్లమొక్కు దిలీప్ , పిట్టల మనోజ్, పాల్గొన్నారు.

# కొమరం భీం ఆశయ సాధనకు కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

**పక్కల సడవలి నాయకపోడ్**

**సేవా సంఘం జిల్లా వర్కింగ్**

**ప్రెసిడెంట్ కండెల రామచందర్**

మహాముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త

కొమరం భీం ఆశయ సాధనకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, నాయకపోడ్ సేవా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రాంచందర్ పిలుపునిచ్చారు.బుధవారం కొమురం భీమ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, నాయకపోడ్ సేవా సంఘం సంయుక్తంగా మహాముత్తారం మండలంలోని యామన్ పల్లి లో గల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి ఆధ్వర్యంలో మహాముత్తారం మండలం యమన్ పల్లి చౌరస్తాలో కొమరం భీమ్ జయంతి సందర్భంగా వారి వి గ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ..దేశంలో ఉన్నటువంటి ఆదివాసుల హక్కుల కోసం వారి స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, దౌర్జన్యంగా ఎదిరించి ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీం పోరాటం చేయడం జరిగిందని అన్నారు.నిజాం పాలనలో ఆదివాసులు పశువులను అడవులలో మేపితే వాటిపైన పన్ను విధించడాన్ని, ఆదివాసులందరినీ ఒకతాటిపై తీసుకువచ్చి వాళ్ళు ఏదైతే ఆసిఫాబాద్ పరిసరాల్లో జోడేగా గుట్టను కేంద్రంగా చేసుకొని నిజాం సైనికుల పైన కెరీల్ల దాడిని చేసి ఆదివాసుల హక్కుల కోసం వారు స్వేచ్ఛ స్వతంత్రం కోసం ఎంతగానో కృషి చేశారని అన్నారు.ఆ మహానీయుని జయంతి సందర్భంగా స్మరించుకుంటూ, వారి పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, సరస్వతి పుష్కరాల ఉత్సవ కమిటీ డైరెక్టర్, బీసుల నరసయ్య, నాయక ఫోడ్ సేవా సమితి మండల అధ్యక్షులు ర్నానేని వెంకటరాజం, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి రామినేని సురేందర్, నాయక పోడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల రామచందర్, నాయక ఫోడ్ కులస్తులు అరవ్నెడి సురేష్, ర్నానేని పెద్ద మల్లయ్య, రామినేని లక్ష ్మయ్య, కృష్ణంరాజు, రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ, బొందయ్య, మార్క బాపు, రమణాకర్, నీలం రవితదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ కళాశాల హాస్టల్లో ఫార్మసీ విద్యార్థులకు అవకాశం కల్పించాలి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్ క్యాస్ట్ బారురా కళాశాల వసతి గృహంలో ఫార్మ్ డి, బీఫార్మసీ విద్యార్థులకు కళాశాల హాస్టల్ లో వసతి కల్పించాలని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. అనంతరం ఎబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా పరిధిలో వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెలలో ఫామ్ డి, బీఫార్మసీ కౌన్సిలింగ్లో, వరంగల్ జిల్లాలోని వివిధ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు, అడ్మిషన్ పొందగా, అడ్మిషన్



పొందిన విద్యార్థులకు కళాశాల హాస్టల్ లో అడ్మిషన్ ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు, తెలంగాణ ప్రభుత్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ నెలలో అడ్మిషన్ ప్రక్రియ కొనసాగిస్తున్న తరుణంలో సంబంధిత అధికారులు కళాశాల హాస్టల్ లో అడ్మిషన్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇట్టి విషయంపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి ఎస్సీ కళాశాల హాస్టల్ లో ఎస్సీ విద్యార్థులకు అవకాశం కల్పించాల్సిందిగా కోరారు, ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, శంకర్, వినయ్, ప్రశాంత్, ప్రమోద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుల బకాయిలు విడుదల చేయాలి

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని రేవా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంక బద్రినారాయణ , గుగులోతు కిషన్‌నాయక్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి రెవిన్యూ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంగా ఉద్యోగ విరమణ పొందిన వారికి రావాల్సిన జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్‌మెంట్, కమిషన్, గ్రాట్యూటి ఇప్పటి వరకు అందలేదన్నారు. ఉద్యోగ విరమణ తర్వాత వెంటనే రావాల్సిన బకాయిలు రాకపోవడంతో పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలో ఇలా ఉండేది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సోమ గోవర్ధన్, కోశాధికారి ఉపాధ్యక్షులు, యోగేశ్వరరావు, కోశాధికారి చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, పద్మ, వెంకన్న, లక్ష్మి, రవీందర్, గోవర్ధన్ మురళీధర స్వామి, నిరంజన్‌రెడ్డి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుదవారం పరామర్శించారు. మాజీ ఉపసర్పంచ్ తల్లి మేడి లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ గ్రామానకి చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, సొసైటి డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, భూక్య భాస్కర్, బొంత శ్రీను, మండల రవి, ఉప్పరి వీరస్వామి, భూక్య బాలు, బోడ ధన్‌సింగ్, మేడి సంతోష్, తదితరులు ఉన్నారు.

**–బీసీ సంఘం ఆధ్వర్యంలో....:** కాగా బీసీ సంక్షేమ సంఘం గ్రామ కమిటి అధ్యక్షుడు మేడి సాయికృష్ణగౌడ్ నానమ్మ మృతిచెందగా విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇంచార్జి జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్, మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట చెన్నూరి రవి, మరుపల వీరస్వామి, బర్ల యాకయ్య, చెన్నూరి స్వామి, కందాల వెంకటేశ్వర్లు, కత్తి స్వామిగౌడ్, కుమారస్వామి, తాళ్ల సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## మహేశ్వరం పెద్దచెరువు కట్ట మరమ్మత్తు చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మండలంలో ని మహేశ్వరం గ్రామ పెద్ద చెరువు కట్టకు ముళ్లపొదలు తొలగించి మరమ్మత్తు చేయాలని ఆ గ్రామ యూత్ అధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్, సిపిఎం గ్రామ కార్యదర్శులు నీటి పారుదల శాఖ ఏఈని కోరారు. గ్రామ రైతులు పెద్ద చెరువు ఆయకట్టు రైతులు కూలీలు తమ పంట పొలాల వద్దకు పోవాలంటే ఇబ్బందిగా ఉందని, చెరువు కట్ట అంత ముళ్ల పొదలతో అల్లుకొని పోవడం వలన కూలీలు పనులకు పోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ చెరువు క్రింద 500 ఎకరాల వరి సాగు అవుతుందని సంబంధిత శాఖాధికారులు తక్షణమే స్పందించి కట్టను మరమ్మత్తు చేయాలని కోరారు.

## మానవ అక్రమ రవాణ నిర్మూలించడం అందరి బాధ్యత

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్22,ప్రభాతవార్త:



మానవ అక్రమ రవాణా నిర్మూలనలో ప్రజలందరు భాగస్వామ్యం కావాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణమూర్తి, కోర్సు కోఆర్డినేటర్ విజయకుమారి, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ చంద్రయ్యలు అన్నారు. పట్టణంలోని స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్‌లో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తుందన్నారు. దీనికి పేద, మధ్యతరగతి అమ్మాయిలు ఎక్కువగా గురవుతున్నారని, సమాజంలో ప్రజలతో, విద్యార్థులతో సన్నిహితంగా ఉండి వారికి అవగాహన కల్పించాలన్నారు. సైబర్ ట్రాఫికింగ్ చాలా వేగంగా విస్తరిస్తున్న జటిలమైన సమస్య అయినందున పిల్లలకు ఫొన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను వివరించాలన్నారు. మానవ అక్రమ రవాణాను ఆదిలోనే అడ్డుకుంటే ఆడపిల్లలను రక్షించుకోవచ్చని, ప్రతి రోజు ఎంతోమంది ఆడపిల్లల దీని బారిన పడుతున్నారని అన్నారు. ప్రజ్వల సంస్థ ద్వారా ఇప్పటి వరకు 30వేల మంది మహిళలను కాపాడడం జరిగిందన్నారు. సైబర్ ట్రాఫికింగ్ గురికాకుండా అవగాహన కల్పించాలన్నారు. ఈ శిక్షణలో మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, బాధితురాలిపై ఉండే ప్రభావాలు, సైబర్ అదారిత అక్రమ రవాణా చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కోబ్రా, ఉషారాణి, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్‌కు సన్మానం

నెక్కొండ, అక్టోబర్ 22, ప్రభాతవార్త



తెలంగాణ బిజెపి అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు బుధవారం హైదరాబాద్ లో రాష్ట్ర పెరిక సంఘం నాయకులతో సమావేశం అయ్యారు. పెరిక సంఘం కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన గటిక విజయ్ కుమార్‌ను ఈ సందర్భంగా రాంచందర్ రావు ఘనంగా సన్మానించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆదిలాబాద్, రామగుండం స్థానాలను పెరిక కులస్తులకు కేటాయించామని ఈ సందర్భంగా రాంచందర్ రావు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కూడా ఇలాంటి మరిన్ని అవకాశాలు కల్పిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర పెరిక సంఘం సిఫారసు చేసిన పేర్లను బిజెపి అభ్యర్థిత్వానికి పరిశీలిస్తాం అని రాంచందర్ రావు హామీ ఇచ్చారు. కోకాపేటలో నిర్మాణంలో ఉన్న పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి చేవెళ్ల ఎంపీతో పాటు ఇతర ప్రజాప్రతినిధుల సి.డి.ఎఫ్. నిధులు సమకూర్చే ప్రయత్నం చేస్తానని రాంచందర్ రావు హామీ ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మద్దా లింగయ్య,కోకాపేట ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్ సుందరి వీర భాస్కర్ లకు అభినందనలు తెలిపారు.

## ఇందిరాపార్కువద్ద భారీ ధర్నాను బీసీలు విజయవంతం చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకు రేపు హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన భారీ ధర్నా కార్యక్రమాన్ని బీసీలందరు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని స్టేట్ కోఆర్డినేటర్ ముంజాల రాజేందర్‌గౌడ్ పిలుపునిచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధించుటకు ఈ ధర్నాలో భవిష్యత్ ప్రణాళిక మహాపోరాటాన్ని ప్రకటించనున్నందున బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలందరు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల ఇంచార్జి సంగాల శివకృష్ణ, దండెం స్వామి, పోశాల లక్ష్మీనారాయణ, కళ్లెపల్లి సదయ్య, ఎండి పాషా, కొలిపాక మహేష్, ఎండి జాకీర్, కూరంగడ్ల రాజు, బడ్డూరి నాగబాబు, చిందం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల మూడవ ,ఐదవ సెమిస్టర్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలు నవంబర్ 14వ తేదీ వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అన్నారు. ఈ పరీక్షలను పరీక్షా షెడ్యూల్ ప్రకారం కచ్చితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు మంచినీటి వసతి, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షా కేంద్రంలో తగిన ఏర్పాట్లు, పర్యవేక్షణ బృందం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, పరీక్ష పరిశీలకులు డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి అధ్యాపకులు పాల్గొన్నారు.

# మేడారం మహాజాతర ఏర్పాట్లపై సమీక్షా

సచివాలయంలో మహా జాతర నిర్వహణపై సమావేశం.
సమీక్ష నిర్వహించిన గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్.
జాతర నిర్వహణకు గిరిజన సంక్షేమ శాఖ కేటాయించిన మొత్తం **150** కోట్లు.
సివిల్ వర్కులకి **90** కోట్లు కేటాయింపు.
నాన్ సివిల్ వర్కులకి **60** కోట్లు కేటాయింపు.








**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** ప్రతి రెండేళ్లకు ఒకసారి అత్యంత వైభవంగా జరిగే మేడారం మహా జాతర నిర్వహణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తెలంగాణ మహాకుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా పొరుగునే ఉన్న చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తుంటారు. కోటిన్నర మందికి పైగా భక్తులు అమ్మలను దర్శించుకుంటారు. ఈ క్రమంలో మేడారం మహా జాతర నిర్వహణపై సచివాలయం వేదికగా గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ అన్ని శాఖల అధికారులతో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ప్లాన్ మీద సమీక్ష నిర్వహించారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమీక్ష. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిసబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి మేడారం జాతర నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్-3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ అధికారిని నియమించ నున్నారని తెలిపారు.24 శాశ్వత టవర్స్, 20 సెల్‌ఆన్‌వీల్స్, 350 వైఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. కోర్ రూట్లు, పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించ బడుతుందన్నారు.ఈ ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు.అటవీ శాఖ ఆధ్వర్యంలో 24+9 ఫారెస్ట్ రోడ్లు (కచ్చా నుండి డబుల్ లేన్) రూపంలో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.వీటిలో భాగంగా వైల్డ్ లైఫ్ శాంక్చు వరీలోని రహదారులు కూడా చేర్చ బడ్డా యన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు,92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నా యన్నారు. జాతర సమయానికి ముందు, మధ్య, తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నా యన్నారు. 517 బోరు పాయింట్లు, నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగు తున్నాయన్నారు. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయని, జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగి స్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. 9,111 విద్యుత్ స్తంభాలు,259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టిందని తెలిపారు.జాతర ప్రాంతమంతా ఎండోమెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని సబ్యసాచి ఘోష్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, విద్యుత్ శాఖ సీఎండి వరుణ్ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొని తమ శాఖ పరిధిలో జరుగుతున్న పనుల వివరాలను అందజేశారు.

# ఘనంగా కొమరం భీం 124 జయంతి వేడుకలు

ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.
ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..
చట్ట బద్దత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలి.
ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆదివాసీ సంఘాలు.



**వెంకటాపురం, ప్రభాతవార్త** చట్ట బద్దత లేని లంబాడా కులానికి ఎస్టీ హోదా ఎలా ఇస్తారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించాయి.ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ 124 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ విగ్రహానికి మహిళా నాయకులు జేజ్జరి నారాయణమ్మ,ఇర్ప లక్షి ్మ పూజ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు పశువుల సూర్యనారాయణ, మండల నాయకులు సిద్ధిబోయిన భుజంగరావు కొమరం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, తెలంగాణ భూమి పుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచందర్రావు,గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర నాయకులు పూనెం ప్రతాప్, అడ్వకేట్ చింత సమ్మయ్య, ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్సిక సతీష్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివాసి పోరాట యోధుడు,గోండు బెబ్బులి కొమురం భీం125వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ లంబడాలు మహా రాష్ట్రంలో బీసీలుగా చతిస్గడ్ రాష్ట్రంలో ఎస్సీలుగా రాజస్థాన్ లో ఓసిలుగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా ఎస్టీలుగా కొనసాగుతారని పాలకులని ప్రశ్నించారు.1976 సంవత్సరం నుండి లంబడాలు అక్రమంగా ఎస్టీలుగా కొనసాగడం వల్ల ఆదివాసుల రిజర్వేషన్, విద్యా, ఉద్యోగ రాజకీయ, సంక్షేమ పథకాలలో మొత్తం లంబాడీలు అక్రమంగా దోచుకుంటున్నారని మండిపడ్డారు.ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 3 ఏటూరు నాగారం ఐటిడిఏ నందు తెలంగాణ రాష్ట్రంలో చట్టబద్ధతలేని లంబాడీలను తొలగించాలని కోరుతూ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజలకు యువతి యువకులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లంబాడాలను తొలగింపు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్య క్రమంలో తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుచ్చంటి చిరంజీవి,గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్,ఆదివాసి నవనిర్మాణ సేన జిల్లా నాయకులు కుంజ మహేష్ , శంకర్ ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు క్రిష్ణ బాబు,ఉపాధ్యక్షులు తాటి రాంబాబు,తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు తాటి లక్ష ్మణరావు ఉండం రాంప్రసాద్, శంకర్, మట్టి రమేష్,ఆదివాసి ప్రజలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ములుగు వార్త

### నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించండి

- ప్రభుత్వ మద్దతు ధర పొందండి



**వెంకటాపురం,ప్రభాతవార్త** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ (పిఎసిఎస్) అధ్యక్షుడు చిడెం మోహన్ రావు రైతులను కోరారు. బుధవారం వెంకటాపురం, ఆలుబాక గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పిఎసిఎస్ ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తక్కువ ధరలకు దళారీలకు అమ్మి నష్టపోకుండా ప్రభుత్వ నిర్దేశిత ధరకు విక్రయించాలని సూచించారు. ఏగ్రేడ్ ధాన్యానికి క్వింటాల్‌కు ..2,389, కామన్ రకాలకు ..2,369 మద్దతు ధరగా చెల్లించబడుతుందని తెలిపారు. అదనంగా సన్న రకాల ధాన్యానికి క్వింటాల్‌కు ..500 బోనస్ అందజేయ నున్నట్టు సొసైటీ ముఖ్య కార్య నిర్వాహణ అధికారి ఆర్.వి.వి. సత్యనారాయణ తెలిపారు. రైతులు శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చి విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర ప్రయోజనం పొందాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పల్నాటి ప్రకాశ్, ఇన్‌చార్జీలు సుధారాణి, తోట పూర్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

వెంకటాపురం,ప్రభాతవార్త

ఏజెన్సీ రైతులు పంటల సమస్యల అధిగమించేందుకు ముందడుగు



వేసారు.వెంకటాపురం మండలంలో వరి రకము ఎంటియు 1001లో సమస్యలు ఉన్నాయని కొంతమంది రైతులు స్థానిక మండల వ్యవసాయ అధికారి నవీన్ దృష్టికి తెచ్చి నట్లు అధికారులు పేర్కొన్నారు.ఆ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం మండల వ్యవసాయ అధికారి నవీన్,ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం,వరంగల్ శాస్త్రవేత్తలు కలిసి మండలంలో బెస్త గూడెం,నూగురు గ్రామాలలో వరి పంట పొలాలను పరిశీలించినట్లు ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులు దగ్గర నుండి రైతులు ఉపయోగించిన ఎరువులు,పురుగు మందులు పూర్తి వివరాలను సేకరించినట్లు వివరించారు.దీనిపై అధ్యయనం చేసి సమగ్రమైన నివేదికను త్వరలోనే అందిస్తామని శాస్త్రవేత్తలు తెలిపారు.పంట తెగుళ్ల పై రైతులకు సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ విజయ్, భాస్కర్, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ అండ్ హెడ్ డాక్టర్ రాజకుమార్,డాక్టర్ సౌందర్య,కుమారస్వామి,టీజి సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్,ఏఈఓ శ్యాంకుమార్,రైతులు చుంచు శ్రీనివాస్,మాటూరు ప్రశాంత్ పాల్గొనడం జరిగింది.

# అక్రమ ఇసుక దందా ఆగేది లేదా

**మండలంలో ఎక్కడ చూసినా ఇసుక డంపులే**
**ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా**
**అక్రమ దందా సృష్టిస్తున్న ట్రాక్టర్ యజమానులు**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక వాగులలో దొరుకుట కష్టమేనని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని ట్రాక్టర్ యాజమాన్యం అక్రమ దందాకు తెరలపుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.గుండ్ల వాగు, దెయ్యాల వాగు, గౌరారం వాగు, ప్రాంతాలైన చల్వాయి సోమల గడ్డ, రంగాపురం, పసర నాగారం, ప్రాంతాల నుండి ప్రతినిత్యం వందలాది ట్రాక్టర్ల యజమానులు ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తోలుతున్నామనీ, తహసిల్దార్ కార్యాలయం పత్రాలు చూపిస్తూ ఇసుకను కుప్పలుగా పోసుకుంటూ అవకాశం వచ్చిందే, దర్జాగా అమ్ముకుంటూ కాసులు తీసుకుంటూ ఇసుక అక్రమ దందాను నడుపుతున్నారు. మండల వ్యాప్తంగా 18 గ్రామ పంచాయతీల పరిధిలో 477 ఇందిరమ్మ గృహాలు లబ్ధిదారులకు మంజూరు అయినాయి. వీటిలో నిర్మాణాలు పలు దశలలో కొనసాగుతున్నాయి. వీటికి ఇసుక రవాణా ఉచితం కావడంతో, లబ్ధిదారులు తాము పలానా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తామని, హౌసింగ్ మరియు పంచాయతీ అధికారుల అనుమతితో తహసిల్దార్ కార్యాలయం నుండి అనుమతి పత్రాలను తీసుకుని ఆయా గృహాలకు ఇసుకను తరలిస్తున్నారు. ఎప్పుడు చూసినా ఇందిరమ్మ ఇసుక అని చెప్పడమే కొంతమంది ట్రాక్టర్ యాజమాన్యం వారికి ఉన్న స్థలాలలో కుప్పలు కుప్పలుగా ఇసుకను పోసుకొని, అవసరానుగుణంగా విక్రయిస్తూ తేప్పలు తేప్పలుగా సంపాదిస్తున్నారు. ఇందిరమ్మ గృహాలు ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు ప్రతిరోజు నిత్యం ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తూనే ఉన్నాయి. కొందరు సంబంధిత శాఖ అధి కారులకు ఫిర్యాదు చేసినప్పటికిని ఫలితం లేదని ప్రజలు అంటున్నారు. ఈ విషయమైతా హసిల్దార్ స్పందిస్తూ, ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుకను అందించాలని ఆదేశాలు ఉన్నందున తాము సంబంధిత శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రాలను చూసి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతేకానీ స్పష్టమైన ఆధారాలు లేనంతవరకు తాము ఎవరిని ఏమీ చేయలేమని ఇసుక రవాణా ఆపితే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు ఆగిపోయే అవకాశం ఉన్నందున ప్రభుత్వ పరంగా ఇసుక అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ట్రాక్టర్ యాజమాన్యం అక్రమాలకు పాల్పడి కుప్పలు కుప్పలుగా ఇసుకను పోసుకుంటే తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు. మరి కొందరు ఇతర శాఖల అధికారులతో మాట్లాడి నప్పటికిని ఇందిరమ్మ గృహ నిర్మాణాల కొనసాగుతున్నందున ట్రాక్టర్లను ఆపలేమని లారీలకు ఎత్తుతున్నారు అన్న అంశంపై నిఘ ఉంచామని దొరికితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని అన్నారు. గతంలో కూడా అక్రమాలకు పాల్పడిన అంశాలపై నిగా పెట్టి లారీలను పట్టుకోవడం జరిగిందని ప్రస్తుతం కూడా అదే విధమైన నిగాను కొనసాగిస్తున్నామని దొరికితే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభాత వార్త ప్రతినిధి చరవాణిలో తాసిల్దార్ని వివరణ కోరగా.ప్రభుత్వ నిబంధనలకు అను గుణంగా అనుమతులు ఇస్తున్నాం. తాహసిల్దార్ సృజన్ కుమార్ ఇందిరమ్మ గృహాల నిర్మాణం కోసం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గృహ నిర్మాణ శాఖ మరియు పంచాయతీ రాజ్ శాఖ పత్రాలను పరిశీలించి అనుమతులను ఇస్తున్నాం. ఇందిరమ్మ గృహాలకు ఇసుకను అందించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కొన సాగిస్తున్నాం. ట్రాక్టర్ యజమానులు అక్రమంగా పలు ప్రదేశాల్లో ఇసుక కుప్పలు పోసి విక్రయిస్తున్నట్లు దృష్టికి రావడం జరిగింది. దీనిపై సిబ్బందితో ఇన్వెస్టిగేషన్ చేయిస్తున్నాం. ట్రాక్టర్ యాజమాన్యం ఇసుకను అక్రమంగా నిలువ చేసుకున్నట్లు దృష్టికి వస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణగా చర్యలు తప్పవు .

# ఏటూర్‌నాగారం వార్త



## పీఆర్సీ,డిఏలు ప్రభుత్వం ప్రకటించాలి

**యుటిఫ్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్**
**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త**



డిఏ లు, పీఆర్సీ లు వెంటనే ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ గారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన డిఏలు( డియర్ నెస్ అలవెన్స్ ),పీఆర్సీ( పే రివిజన్ కమిషన్) ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. బుధవారం మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన టీఎస్ యుటిఎఫ్ సమావేశంలో మాట్లా డారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డిఏ లు ఇవ్వకుండా పాత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ప్రభుత్వం అదే ధోరణి అవలంబిస్తుందన్నారు.ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు ముందు ఉన్నందున వెంటనే 5 డిఏ లు పెండింగ్లో ఉన్నందున, అన్ని డిఏలు ప్రకటించా లని ప్రభుత్వాన్ని కోరారు. పిఆర్సి 2023 జూలై నుండి ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం మర్చి పోయిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగులకు రావలసిన డిఏలు పిఆర్సిలు ఆర్థికపరమైన అంశాలను ఇబ్బంది పెట్టకుండా ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు అల్లం శ్రీనివాస్, మాలోత్ రాజు, నాగరాజ్, సిహెచ్ లక్ష్మయ్య, మంకిడి స్వరూప, విజయ భాస్కర్, జోష్ణేశ్వరరావు, తల్లాడి నాగేశ్వరావు, మల్లెం నరేష్, అజ్మీర రాజేందర్, లాకావత్ హరిలాల్లాకావత్, బి సుజాత, గడ్డం ప్రేమ్, గూడూరు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు


**పసర రెండవ ఎస్ ఐ నాగరాజు**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర 163 వ జాతీయ రహదారి డివైడర్ విరువైపులా ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి చౌరస్తాలో నాలుగు వైపుల వాహనాలు కనపడే విధంగా, బుదవారం పసర రెండవ ఎస్.ఐ. నాగరాజు ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, మేడారం జాతరకు వచ్చే వాహనాలను దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పసర చౌరస్తాలో, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్ పరిధిలో టర్నింగ్ పాయింట్లలో వాహనాలు కనపడే విధంగా కొమ్మలను తొలగిస్తున్నామని, యూటర్న్ తీసుకునే వాహనదారులకు డివైడర్ మధ్యలో విరువైపులా చెట్ల కొమ్మలు ఏపుగా భారీగా పెరగడంతో, వాహనదారులకు వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగి సూచనలు ఉన్నాయని, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ. కాంతారావు, హెడ్ కానిస్టేబుల్ సుభాష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యపై ప్రత్యేక ప్రణాళికలు

**వాజేడు మండల ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి**



**ప్రభాతవార్త వాజేడు** విద్యపై ప్రత్యేక దృష్టితో ప్రణాళికలు తయారు చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి అన్నారు. బుధవారం వాజేడు మండలంలో పర్యటించిన పలు పాఠశాలను సందర్శించారు. వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి ఏ.సిద్ధార్థరెడ్డి సందర్శించడం జరిగింది.పాఠశాలలో తరగతి గదులను,బోధనా పద్ధతులు,విద్యార్థుల విద్యా పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ప్రతి తరగతిలోని విద్యార్థులను సబ్జెక్టు వారీగా కొన్ని ప్రశ్నలను అడిగి విద్యార్థులకు సలహాలు సూచనలు అందజేశారు. తదనంతరం ఎం.పీ.పి ఎస్ నాగారం, యం.పి.యూ.పి.ఎస్ జగన్నాథ పురం, కేజీబీవి వాజేడు పాఠశాలలను సందర్శించి, పిల్లల విద్యా అభ్యసన సామర్థ్యా లను పెంపొందించాలని మరియు ఉపాధ్యా యులు విధిగా టీచర్ డైరీలను, పాఠ్య ప్రణాళికలను రాసి అనుసరించాలని,ప్రైమరీ పాఠశాలల స్థాయిలో అభ్యసన సామాగ్రి అందించాలని,బోధనా అభ్యసన కృత్యాలను అనుసరించి బోధన చేయాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించి, పరిశుభ్రమైన వాతావరణములో రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచనలు ఇచ్చారు. కేజీబీవీ విద్యార్థులలోతో కలిసి విద్యార్థులకు అందించే భోజనాన్ని స్వీకరించిన ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులందరూ, మరియు విద్యార్థులందరూ సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా ఎఫ్.ఆర్. ఎస్ లో హాజరు నమోదు చేయాలని అన్నారు.అంతే కాకుండా ములుగు జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్ లో వాజేడు మండలం 100!! నమోదు చేసి ముందంజలో ఉండడంతో మండల విద్యాశాఖాధికారి తేజావత్ వెంకటేశ్వరరావును అభినందించారు. బడికి రాని పిల్లల జాబితా తయారు చేసి, బడి ఈడు పిల్లలందరూ బడిలో నమోదు అయి పైతరగతుల చదువులో కొనసాగేలా చూడాలని అన్నారు. అనంతరం మండల విద్యా వనరుల కేంద్రాన్ని సందర్శించిన ఆయన మండలానికి సంబంధించిన డేటా ఎప్పటికప్పుడు జిల్లాకు పంపించి సహకరించాలని కోరారు. ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకొని అన్ని ఆన్లైన్ పనులు సకాలంలో పూర్తిచేసి జిల్లాలో ముందంజలో ఉండాలని ఆకాం క్షించారు. ఎమ్మార్సీ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ సమన్వ యకులు పీర్ల కృష్ణబాబు, వాజేడు స్కూల్ కాంప్లెక్సు ప్రధానో పాధ్యాయులు ఆనందరావు, ధర్మవరం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు వేణు గోపాల్, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది దావూద్, నరేష్, వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీనివాస రావు వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రభాతవార్త ఏ టూర్ నాగారం అక్టోబర్ 22::** మండల కేంద్రంలో నీ ఆకుల వారి ఘనపురం 13వ వార్డులో ఇటీవల మరణించిన కోటగిరి లక్ష్మి దశదిన కర్మ కు మాజీ ఎంపీపీ తూరం పద్మ మరియు మాజీ వార్డు సభ్యులు జగన్నాథం నాగసాగర్ హాజరై మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి,5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పింగిలి కమలాకర్ రెడ్డి , చిన్నిపెల్లి నాగరాజు, బూర వెంకన్న,నునావత్ భరత్, కందుకూరి నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

**టిఏజీఎస్ జిల్లా కార్యదర్శి. గొంది రాజేష్**

**గోవిందరాపేట ప్రభాతవార్త** మండలంలోని పసర గ్రామంలో బుధవారం నాడు, కొమురం భీం జయంతి సందర్భంగా, కొమురం భీం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ మాట్లాడుతూ, నిజాం నవాబ్ కి వ్యతిరేకంగా అడవి బిడ్డల హక్కుల కోసం మిలిటెంట్ పోరాటాలు చేసి, నిజాం నవాబ్ నీ ఎదిరించిన ఘనత కొమరం భీం ది అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జల్,జంగిల్, జమీన్ హమారా హై అనే నినాదాన్ని సృష్టించిన ఘనత ఆయనకే దక్కుతుంది అని అన్నారు. నిజం నవాబ్ భూ ఆక్రమణలకు దోపిడీకి వ్యతిరేకంగా ఆదివాసీ ప్రజానీకాన్నీ చైతన్య పరిచి దళాలుగా ఏర్పాటు చేసి, నిజాం పై వీరోచిత పోరాటాలు చేసి ఆదివాసీ జాతి కోసం కోసం పోరాడారని అన్నారు, భవిష్యత్తులో కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి కోసం ఆదివాసి ప్రజలంతా ఉద్యమించాల్సిన అవసరముందని ఆయన అన్నారు. కొమరం భీమ్ పోరాట, ప్రాణత్యాగ ఫలితమే ఈనాడు ఆదివాసీలు అనుభవిస్తున్న రాజ్యాంగ హక్కులు మరియు ఫలాలు అని కొనియాడారు. కొమరం భీమ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండి అయన ఆశయ సాధన కోసం కలిసి పోరాడటమే మనం ఆయనకు ఇచ్చే అసలైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి, ఉపాధ్యక్షులు తోలేం కిష్టయ్య, పూనెం నాగేష్, ఊకె ప్రభాకర్, సహాయ కార్యదర్శులు కుర్సం చిరంజీవి, కోరం చిరంజీవి, అల్లెం అశోక్,మడకం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# తడి,పొడి,చెత్త కోసం డబ్బాలను పంపిణీ

అక్టోబర్ 22 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)

కాజీపేట 64 డివిజన్ పరిధిలోని ఉనికి చర్ల గ్రామంలో పర్యావరణాన్ని పరిరక్షి ంచడానికి తడి,పొడి,చెత్త డబ్బాల పంపిణీ,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,చాహత్ బాజ్‌పాయ్,ఆదేశాల మేరకు.64వ డివిజన్, కార్పొరేటర్,ఆవాల.రాధిక రెడ్డి, పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ,ప్రభుత్వాలు,స్థానిక సంస్థలు ఆలా,చెత్త నిర్వహణను మెరుగుపరచడానికి తడి,పొడి చెత్త కోసం డబ్బాలను పంపిణీ చేస్తున్నాయి. ఈ పొడి చెత్త పంపిణీలో భాగంగా, ప్రతి ఇంటికి రెండు చెత్త డబ్బాలను అందిస్తున్నాము, ఇవి తడి వ్యర్థాలు (ఆహార



వ్యర్థాలు, ఆకుపచ్చ చెత్త వంటివి) పొడి వ్యర్థాలు (ప్లాస్టిక్, కాగితం,గాజు వంటివి) వేరు చేయడానికి ఉపయోగపడతాయి. పౌరులు ఈ డబ్బాలను ఉపయోగించి చెత్తను వేరు చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షి ంచడంలో సహాయపడాలని అధికారులు కోరుతున్నారు.పొడి చెత్త డబ్బా: సీసాలు, డబ్బాలు, ప్లాస్టిక్, కాగితం, గాజు, లోహాలు వంటివి వేరు చేసి గుర్తించిన డబ్బాలలో వేయాలి అన్నారు.ఈ విభజన వల్ల వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుంది. పునర్వినియోగం పెరిగి, పర్యావరణానికి మేలు జరుగుతుంది.పట్టణ ప్రగతి వంటి,కార్యక్రమాలలో భాగంగా, అనేక నగరాలు, పట్టణాలలో ఈ డబ్బాలను పంపిణీ చేస్తున్నారు. కొన్ని నగరాల్లో తడి, పొడి చెత్తను వేరు చేయకపోతే జరిమానాలు కూడా విధించే అవకాశం ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో సనిటేషన్ ఇన్స్పెక్టర్ గోనెల. రవీందర్, సనిటరీనిటేషన్ జవాన్,తిప్పారపు.సునీల్, గ్రామ ప్రజలు, మున్సిపల్,వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు




## నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై దాడి అమానుషం

### టిడబ్ల్యూజెఎఫ్ హనుమకొండ జిల్లా కార్యవర్గం

అక్టోబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :





నమస్తే దినపత్రిక యూనిట్ కార్యాలయం పై కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడి యత్నం అమానుషమని టిడబ్ల్యూ జేఎఫ్ హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టి.వి .రాజు గౌడ్, అంతడుపుల శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యలపై వార్తలు రాసే పత్రికలకు వార్తలు వ్రాసే స్వేచ్ఛ ఉంటుందని, వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదని వారు అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం మంచిపద్ధతి కాదని హితువు పలికారు.దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, అధికార పార్టీ నేతలు సంయమనం పాటించాలని మీడియాపై దాడులను ప్రోత్సహించటం సరికాదని వారికి టిడబ్ల్యూజేఎఫ్ హన్మకొండ జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు టివి రాజు, అంతడుపుల శ్రీనివాస్ హితువు పలికారు.

## కార్తీక మాసోత్సవాలను ఘనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

### రుద్రేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు

ప్రభాతవార్త సుబేదారి:



పరమశివుడి ఎంతో ప్రీతి పాత్రమైన కార్తీక మాసోత్సవ వేడుకలు బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు వేయి స్తంభాల దేవాలయంలో జ్యోతి వెలిగించి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు.అంతకముందు ఎమ్మెల్యే నాయిని దంపతులు రుద్రేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.పూజల అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందించి,ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్తీక మాసం అనేది శైవ భక్తులకే కాదు, ప్రతి హిందువుకూ ఒక పవిత్రమైన కాలం. పరమశివుని ఆరాధనకు ఈ మాసం ఎంతో అనుకూలంగా ఉంటుంది. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగిస్తూ, శివాలయాలకు వచ్చి పూజలు చేయాలని కోరుతున్నాను. మన సంస్కృతిని, సంప్రదాయాలను మరింత బలంగా నిలబెట్టే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి. ఈ కార్తీక మాసం అందరికీ శాంతి, సౌభాగ్యం, ఆరోగ్యాన్ని తీసుకురావాలి అని ఆకాంక్షి ంచారు.కార్తీక మాస పూజ కార్యక్రమాలకు భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ సంపత్,ఆలయ కార్యనిర్వాహక అధికారి అనిల్, ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ,నాయకులు కుమార్ యాదవ్,నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన వీరుడు కొమురం భీమ్

అక్టోబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొమురం భీమ్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా. బిఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్దన్ గౌడ్, కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ ముదిరాజ్ లు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన గొప్ప వీరుడు కొమరం భీమ్ అని అన్నారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు అని వారు తెలిపారు. ఆదివాసులకు జరుగుతున్న అన్యాయంపై పోరాడిన పోరుబిడ్డ అని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆదివాసీ బిడ్డ కొమురం భీమ్ కు సముచిత గౌరవం ఇవ్వడం జరిగిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం కొమురం భీమ్ పేరిట జిల్లా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొమురం భీమ్ జయంతులు, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం జరిగిందని అన్నారు.అలాగే నాయిని నర్సింహా రెడ్డి కార్మిక పక్షపాతి అని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో వారు ఎంతో కీలక భూమిక పోషించారని వారు అన్నారు. టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా వారు పార్టీకి ఎంతో సేవ చేశారు అని అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా హోం శాఖ మంత్రిగా వారు తెలంగాణకు ఎనలేని సేవలు చేశారు అని అన్నారు. కార్మికుల కోసం అనేక చట్టాలను అమలు చేయడంలో వారు కీలకంగా వ్యవహరించారు అని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, మేకల బాబు రావు, నాయకులు బీఆర్ఎస్ పార్టీ హసన్‌పర్తి మండల అధ్యక్షులు బండి రజినీకుమార్, సల్వాజి రవీందర్ రావు, గౌస్ ఖాన్, సౌరం రఘు, మహేష్, చాగంటి రమేష్, బైరపాక ప్రశాంత్, పెరుకారి శ్రీధర్ రావు, దేవమ్మ, వరుణ్, సంపతి రఘు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను అమ్మితే ఊరుకోం

### కుడా వేలాన్ని అడ్డుకుంటాం

### బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి హెచ్చరిక

అక్టోబర్ 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



ప్రభుత్వ ఆదాయం కోసం విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడాన్ని భారతీయ జనతా పార్టీ (బిజెపి) తీవ్రంగా వ్యతిరేకి స్తోందని హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు శ్రీమతి రావు పద్మ రెడ్డి హెచ్చరించారు. కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఆధ్వర్యంలో హనుమ కొండలోని బాలసముద్రంలో గల 2.27 ఎకరాల (12,957 చదరపు గజాల) ప్రభుత్వ భూమిని బహిరంగ వేలంపాట ద్వారా విక్రయించాలని చూడటం దారుణమని ఆమె మండిపడ్డారు. ఈ సందర్భంగా రావు పద్మ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ ఖజానాను నింపుకోవడం కోసం ఉన్న భూములను అమ్ముకోవడం పూర్తిగా తగదు. ఇది ప్రజా ఆస్తిని దోచుకోవడమే. ప్రభుత్వం ఆదాయాన్ని పెంచుకోవడానికి వేరే వనరులను అన్వేషించాలి కానీ, భవిష్యత్ తరాల కోసం కాపాడాల్సిన భూములను అమ్మివేయడం బాధ్యతారాహిత్యం," అని అన్నారు."ప్రభుత్వ భూములను విక్రయించడాన్ని బిజెపి పూర్తిగా వ్యతిరేకిస్తుంది. భీకూడాభి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బహిరంగ వేలంపాటను ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వం. బిజెపి శ్రేణులతో కలిసి ఈ వేలాన్ని అడ్డుకుని తీరుతాం," అని రావు పద్మ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.ప్రజల ఆస్తిని కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలా అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని, తక్షణమే ఈ వేలం నిర్ణయాన్ని భీకూడాభి అధికారులు, ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## కాశి బుగ్గ లో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ జన్మదిన వేడుకలు

### మధర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ లో అన్నదానం

వరంగల్ సిటి అక్టోబర్22 ప్రభాతవార్త

వరంగల్ కాశి బుగ్గ ప్రాంతంలో హైడ్రా కమిషనర్ ఐపీఎస్ అధికారి ఏవి రంగనాథ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాశీబుగ్గకు చెందిన దివ్యాంగుడు సయ్యద్ అసద్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు 19వ డివిజన్ లోని మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్‌లో జరిగాయి. ఈ సందర్భంగా మానసిక వికలాంగుల కోసం



అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కమిషనర్ ఏవి రంగనాథ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ అసద్ మాట్లాడుతూ ఏవి రంగనాథ్ వరంగల్ పోలీస్ కమిషనర్ గా ఉన్నప్పుడు తనకు న్యాయం చేశారని తెలిపాడు. హైడ్రా సంస్థ కార్యకలాపాలు ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆ సంస్థ వరంగల్ నగరం లో కూడా విస్తరించాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వరంగల్ జిల్లాలో ప్రభుత్వ భూములు, భూకబ్జాలు విస్తృతంగా జరుగుతున్నాయని, వాటిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, సేవా సంస్థ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఇంతలోనే అంత తొందరా !

**పోలీస్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసి ఒక్కరోజు గడవలేదు**
**విచారణ చేసి చర్యలు తీసుకునే వరకు ఆగకపోతే ఎలా**
**చట్టం తనపని తాను చేస్తుందని తెలిసిన కుటుంబమే కదా.**
**అధికార పార్టీ హోదాలో ఏం చేసినా నడుస్తుందని ధీమానా..**
**భావప్రకటన స్వేచ్ఛపై దాడిని ఖండిస్తున్న మేధావులు**



వరంగల్ క్రైం అక్టోబర్22 ప్రభాతవార్త

హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కుమారుడు దిలీప్ రాజ్ అనుచరులు ఓ దిన పత్రిక కార్యాలయం పై చేసిన దాడిని జర్నలిస్ట్ సంఘాలు భావా ప్రకటన స్వేచ్ఛపై జరిగిన దాడిగా భావిస్తున్నాయి. వారం రోజులుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, అతని కుమారుడు చేస్తున్న అక్రమాలపై ఓ దినపత్రికలో వస్తున్న వరుస కథనాలు ప్రచురితం అయ్యాయి. సదరు పత్రికలో వస్తున్న ఆరోపణలని, కావాలనే పనిగట్టుకొని మాపై రాస్తుందని ఎదురు దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే నగర పోలీస్ కమిషనర్ ను కలిసి సదరు దినపత్రికపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కె.ఆర్ నాగరాజు కుమారుడు దిలీప్ రాజ్ ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసు విచారణలో నిజా నిజాలు తేలేవరకు ఆగకుండానే దాడులకు పాల్పడ్డారు. చట్టం తనపని తను చేసుకుంటూ పోతుందని తెలిసిన కుటుంబమే తొందరపాటు చర్యలకు పాల్పడ్డారు. గడిచిన సంఘటనలో దొంగ ఎవరో దొర ఎవరో తేలకముందే చట్టాన్ని చేతిలో తీసుకోవడం ఎంతవరకు సరైందని మేధావి వర్గం పోలీస్ శాఖలో చర్చ నీయంశం అయ్యింది. అధికార పార్టీ కాంగ్రెస్ లో తండ్రి ఎమ్మెల్యే కుమారుడు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడుగా ఏదైనా చేయొచ్చా అని జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నారు. తండ్రి కొడుకు అనుమతులు లేకుండానే దాడులు ఎలా జరుగుతాయి, సీపీకి ఫిర్యాదు చేసిన మీరు చట్టం వైపు చూడాలే తప్ప అనుచరులను, ఉసిగొల్పిడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఉవన్నం అవుతున్నాయి. ఫిర్యాదు చేసి ఒక్కరోజు గడవక ముందే ఇంతలోనే అంత తొందర పడి, భావ ప్రకటన స్వేచ్ఛపై దాడి చేయడం హేయమైన చర్యగా రాజకీయ విశ్లేషకులు సామాజిక వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దాడులకు పాల్పడిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పాల్గొన్న నాయకులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




## పోలీసు అమరవీరుల త్యాగాలను మరువద్దు

**వరంగల్ అదనపు డిసిపి రవి**

వరంగల్ క్రైం అక్టోబర్ 22 ప్రభాతవార్త




శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను మరువద్దని అదనపు డిసిపి రవి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని సందర్భంగా పోలీసులు క్రొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. అశోక జంక్షన్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము వరకు నిర్వహించిన ఈ ర్యాలీలోని వారు పోలీస్ కమిషనరేట్ కార్యాలయం అమర వీరుల స్థూపం వద్ద చేరుకోని అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం అదనపు డిసిపి మాట్లాడుతూ నక్సలైట్ల చేతుల్లో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు వృధాపోవని, వారి త్యాగాల ద్వారా నేడు ప్రశాంత వాతవరణం నెలకొందని, అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేది నుండి 31 తారీఖు వరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించారు. అదనపు డిసిపిలు సురేష్, ప్రభాకర్ రావు పాటు ఏసిపిలు, ఇన్స్ స్పెక్టర్లు , ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది,పోలీస్ అమర వీరుల కుటుంబం సభ్యులు, జాగృతి కళా బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీకాలపై అవగాహన కల్పించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు**

గీసుకొండ ప్రభాతవార్త



గీసుకొండ పరిధిలోని సబ్ సెంటర్, యూపీహెచ్‌సీ కాశిబుగ్గ లో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ సెషన్స్ పర్యవేక్షి ంచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డనుండి 16 సంవత్సరాల వయసు వచ్చేవరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చూడాలని కోరారు. ప్రజలు ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి ఉండి తమ పిల్లల ఆరోగ్యం కోసం వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ను తమ పిల్లలకు ఇప్పించాలని అన్నారు. అదేవిధంగా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగించాలని, నిలువ ఉంచిన ఆహారము కాకుండా వేడి ఆహారాన్ని భుజించాలని తద్వారా అంటువ్యాధులు, కీటక జనిత వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు తగు పౌష్టిక ఆహారము తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. వైద్యాధికారులు, సిబ్బంది అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయుటకు కృషి చేయాలని, విధుల పట్ల నిరక్ష ్యం వహించరాదని అన్నారు. డిప్యూటీ డి ఎం అనిల్ కుమార్, వైద్య సిబ్బంది కిరణ్ కుమార్, సదానందం, స్థానిక ఏఎన్‌ఎం కళావతి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే రక్తదాన శిబిరం

భీమదేవరపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త:

రక్తదాన శిబిరానికి ఆసక్తిగల యువకులు పాల్గొనాలని ముల్కనూర్ ఎస్సై రాజు కోరారు. ఈనెల 23న పోలీస్‌అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఆసక్తి గలవారు హాజరై కమిషనర్ చేతుల మీదుగా బ్లడ్ డొనేషన్ సర్టిఫికెట్ అందజేయబడుతుందని ఎస్ఐ తెలిపారు

## ఉచిత వైద్య శిబిరం

భీమదేవరపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త:



భీమదేవరపల్లి గ్రామపంచాయతీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బుధవారం రోజున హనుమకొండ జిల్లారెడ్ క్రాస్ సొసైటీ ఉపాధ్యక్షులు పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ సహకారంతోఏర్పాటుచేయగా ప్రత్యేక వైద్యులు200 మంది పేద ప్రజల తోపాటు ఎంపీడీవో వీరేశం, స్థానిక ఎస్సై రాజు అధికారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు వివిధ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాచర్ల సదానందం,డబ్బు శంకర్ ,చాగంటి వెంకటేశ్వర్లు, మర్పాటి శ్రీనివాస్ రెడ్డి, పోగుల శ్రీకాంత్, ఎలకపల్లి రామారావు, తదితర లు పాల్గొన్నారు

## పూలే విగ్రహాన్ని కూల్చడం అమానుషం

భీమదేవరపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త:



వరంగల్ లో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని కూల్చడం అమానుషం అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చె ప్యాలప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రోజున ప్రభాతవార్తతో మాట్లాడుతూ పేదలు విద్యను అభ్యసించాలని జ్యోతిరావు పూలే దంపతులు మహోన్నతమైన ఆలోచనతో అనేక ఇబ్బందులకు అవమానాలు గురై చదువు నేర్పించిన మహనీయులని కొనియాడారు. పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులపై పీడియాస్ నమోదు చేయాలని మరోసారి పునరావృతం కాకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూలే విగ్రహాన్ని కూల్చిన ప్రదేశంలోనే ప్రభుత్వ ఖర్చులతో నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు.

## పూలే విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్య

**టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవిందర్**

వరంగల్ సిటీ అక్టోబర్ 22 ప్రభాతవార్త

వరంగల్ తూర్పు నియోజకవర్గం అండర్ రైల్వే గేట్ ప్రాంతంలో ఉర్సు దర్గా దగ్గరలో ఉన్న బీసీల బడుగు బలహీన వర్గాల కోసం పోరాటాలు చేసిన మహాత్ముడు మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవిందర్ అన్నారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ధ్వంసం అయిన ప్రాంతాన్ని టిడిపి తూర్పు నియోజకవర్గం నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో కూడా విగ్రహంపై దాడి జరిగిందని విధ్వంసానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షి ంచాలని డిమాండ్ చేసారు. బీసీల ఆరాధ్య దైవమైన మహాత్మ జ్యోతిరావు పూలే ధంసమైన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే మంత్రిగా ఉన్న శ్రీమతి శ్రీ కొండా సురేఖ పరిశీలించి తక్షణమే ప్రభుత్వ ఖర్చులతో మహాత్మ జ్యోతిరావు పూలే నిలువెత్తు విగ్రహాన్ని యధా స్థానంలో నిర్మించాలని అన్నారు. విగ్రహ ధ్వంసమైన స్థలాన్ని పరిశీలించిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు శిరబోయిన రాజు, కాంద్రాతి రాజు, పోలేపాక సాయి కుమార్, సురేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండుపంటలకు సాగునీరు అందించే బాధ్యత నాది

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

<u>*రఘునాథపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త :*</u>

ప్రతీ ఎకరానికి రెండుపంటలకు సాగునీరు అందించే బాధ్యత నాది అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపురం, మంగలిబండతండా, జాఫర్‌గూడెం, వెల్ది గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి కాలువల వెంట, రిజర్వాయర్ల వెంట తిరుగుతూ అధికారులతో మాట్లాడుతూ కాలువలు తీయించడం, మారమ్మత్తు పనులు చేయించడం, సిసి లైనింగ్ చేయించడం వల్ల ఈ రోజు అశ్వరావుపల్లి కుడికాలువ ద్వారా రఘునాథపల్లి, లింగాల ఘనపూర్ మండలాలకు రెండు పంటలకు సాగు నీరు అందించగలుగుతున్నామని అన్నారు. యాసంగిలో కూడా పటేల్ గూడెం చెరువు నింపి రఘునాథపల్లి రైతులకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని కోరారు. ప్రజలందరూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కల్లానికి వచ్చిన ధన్యంలో ఒక్క గింజ కూడా తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. మహిళలకు ఉపాధి కల్పించాలి మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతోనే మహిళా సంఘాలకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వకూడదని ఎవరైనా డబ్బులు అడిగితె తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలోనే ధాన్యం అమ్ముకోవాలని, దళారుల వద్దకు వెళ్లి నష్ట పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, లింగాల జగదీష్‌రెడ్డి, మాసంపెల్లి లింగాజీ, డీపీఓ అంభిక సోని, పిడి వసంత, జనగామ ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ ఫణికిషోర్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, మేకల నరేందర్, భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ భాషుమియా, రమేష్, సిద్దేశ్వర్, శ్రవణ్ కుమార్, డిపిఎం, ఎపిఎం, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






# జిల్లా మూడవ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

<u>*కొడకండ్ల, అక్టోబరు 22 ప్రభాతవార్త :*</u>

కొడకండ్ల మండలకేంద్రంలో గౌడ సంఘం కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు నర్మెట శేఖర్ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పాల్గొని కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా మూడవ మహాసభ కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ప్రమాదానికి



గురైన గీతకార్మికులకు జిల్లాలో సుమారు 2కోట్లు పెండింగులో ఉన్నాయని, ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, అదేవిధంగా వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలనీ, కాటమయ్య సేఫ్టీ మోకులు వృత్తి చేసేవారందరికి ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ తాటి, ఈతచెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కొత్తచట్టం తీసుకరావాలనీ, ప్రతిగ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలన్నారు. కాంగ్రేస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పేరు పెట్టాలనీ, గ్రామాలలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పనస చంద్రమౌళి, మండల గౌరవ అధ్యక్షులు జలగం సోమయ్యగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పనస శ్రీనివాస్, గౌడ జనహక్కుల పోరాటం జిల్లా బాధ్యులు నర్మెట శ్రీనివాస్, మామిడి మల్లయ్య, పల్లె ఉప్పలయ్య, నర్మెట శ్రీనివాస్, నర్మెట రాము, బుర్ర వెంకన్న, టిసిఎస్ అధ్యక్షులు నల్లమాస సమ్మయ్య, బొమ్మగాని వెంకన్న, పనస లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ హాస్పిటల్‌లో ఉచిత బీఎండీ పరీక్షలు

<u>*జనగామ టౌన్, అక్టోబరు 22 ప్రభాతవార్త :*</u>

మన శరీరంలోని ఎముకల గట్టితనాన్ని పెంచుకోవడానికి బోన్ మినరల్ డెన్సిటీ (బీఎండీ) పరీక్షలు ఉపయోగపడుతాయని ప్రముఖ ఆర్థోపెడిషియన్ డాక్టర్ అభిలాష్ తెలిపారు. బుధవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఆయుష్మాన్ హాస్పిటల్‌లో ఉచిత బోన్ మినరల్ డెన్సిటీ (బీఎండీ) పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వందమందికి బీఎండీ పరీక్షలు నిర్వహించి అవసరార్తులకు ఎముక సాంద్రత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల ద్వారా శరీరంలోని ఎముకల గట్టితనాన్ని పెంచుకోవడానికి ఒక అవకాశంగా ఉపయోగపడుతుందని, తద్వారా మన ఆరోగ్యకరమైన జీవితాన్ని మెరుగుపరుచుకోవచ్చునని వైద్యులు అభిలాష్ సూచించారు. శిబిరంను సందర్శించిన అవసరార్థులు ఆయుష్మాన్ హాస్పటల్‌లో అందిస్తున్న సేవలను ఈసందర్భంగా వారు కొనియాడారు. అనంతరం హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ హాస్పటల్‌లో ఇలాంటి సేవలను గతంలోకూడా అందించామని, అదేవిధంగా ఇకముందుకూడా ఇవేకాకుండా కొత్తరమైన సేవలను సాంకేతికరంగంలో కొత్తకొత్త వినూత్నమైన పరీక్షలు నిలబెడుతున్నాయని, అలాంటి వాటిని కూడా జనగామ ప్రజలకోసం అందించేందుకు కృషిచేస్తామని తెలియచేశారు. శిబిరంలో కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, డాక్టర్ అభిలాష్‌తోపాటు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# 27న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం

<u>*చిల్పూర్, అక్టోబరు 22 ప్రభాతవార్త :*</u>

ఈనెల 27న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం




శిబిరం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని మా గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా రక్తదానంతో ప్రాణదాతలు కావాలని, మన ప్రాణాలను కాపాడడానికి తమ ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు ఇది మన చిన్న నివాళి అని, వారి త్యాగాన్ని స్మరించుకుంటూ అవసరమైన వారికి జీవనదానం అందించేందుకు రక్తదానం చేద్దామని పిలుపునిచ్చారు.

# వడ్లకొండలో చెస్ ఛాంపియన్షిప్ స్కూల్‌లెవల్ పోటీలు

<u>*జనగామ కల్చరల్, అక్టోబరు 22 ప్రభాతవార్త :*</u>



గుడాల భూమయ్య జ్ఞాపకార్థం ప్రతీసంవత్సరం నిర్వహించే గుడల ఫ్యామిలీ ఫౌండేషన్ వారి చెస్ ఛాంపియన్షిప్ స్కూల్ లెవెల్ పోటీలు జనగామ మండలం వడ్లకొండలోఇన ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలలో అండర్ 9టు అండర్ 14సంవత్సరాల లోపు విద్యార్థులు పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులని ప్రాథమిక పాఠశాల వడ్లకొండ ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు బొగ్గరపు శ్రీనివాసు, దొడ్ల మాధవిలత, చాదరబోయిన రాజశ్రీ, పాత వడ్లకొండ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు నిమ్మ రామిరెడ్డి, ఉపాధ్యాయిని గంగం కవిత అభినందించారు. కార్యక్రమాన్ని నిర్వహించిన గుడాల ఫ్యామిలీ ఫౌండేషన్ చైర్మన్ గుడాల శ్రీను, కోచైర్మన్ వేణు, శ్రీధర్ లను స్కూల్ యాజమాన్యం అభినందించారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కాసాల సంతోష్‌కుమార్ ను పలువురు ప్రశంసించారు.



# మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలి

## - ఎమ్మెల్యే కడియం శ్రీహరి

<u>*రఘునాథపల్లి, అక్టోబరు 22 ప్రభాతవార్త :*</u>

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మండలకేంద్రంలోని ఎంపీడివో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వనిత టీస్టాల్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం అదే ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నమూనా ఇంటిని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామజికంగా ఎదగాలని, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తు మహిళలకు పెద్దపీట వేస్తుందని తెలిపారు.



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. కోటిమంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అందుబాటులో ఉంటూ సకాలంలో బిల్లులు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఆర్డివో, తహసీల్దార్, ఎంపిడివో, డిఆర్ డివో, హౌసింగ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన రాకేష్‌కిషోర్‌ను కఠినంగా శిక్షించాలి

నెక్కొండ, అక్టోబర్ 22, ప్రభాతవార్త

భారత దేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై దాడి జరిగి నేటికీ 15 రోజులు గడుస్తున్న ఎందుకింతవరకు కేసు నమోదు చేయలేదని ఎంఎస్పీ జాతీయ నాయకులు వరంగల్ జిల్లా ఇన్చార్జి వంగూరి ఆనంద్ రావు మాదిగ ప్రశ్నించారు. నెక్కొండ మండల పరిధిలోని అలంకాని పేట గ్రామంలో గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము కరుణాకర్ మాదిగ అధ్యక్ష తన నిర్వహించిన గ్రామసభలో ఆనందరావు మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితమే జార్ఖండ్లో కోర్టులో వాదాపు వాదాలు జరుగుతుండగా కోర్టు న్యాయమూర్తి పై వాగ్వేదానికి దిగిన లాయర్ పై న్యాయమూర్తిని బెదిరింపు ధోరణిలో మాట్లాడినాడని తనిపై వెంటనే కోర్టుదికారం కింద కేసు నమోదు చేసిన సందర్భం మన కళ్ళ ముందు స్పష్టంగా అగుపడుతుంటే గవాయి గారిపై దాడి జరిగి నేటికీ 15 రోజులు గడుస్తున్నా కనీసం



సుమోటోగనైన కేసును ఎందుకు రాకేష్ కిషోర్ పై ఇంతవరకు కేసు నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేసినారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి దళితుడు కావడం మూలాన ఈ రోజున పోలీసు వ్యవస్థ నిరక్ష ్యం చేస్తూ దాడికి పాల్పడ్డ వ్యక్తి రాకేష్ కిషోర్ అగ్రవర్ణానికి చెందిన వ్యక్తి కాబట్టే ఈ నిరక్ష ్యం జరుగుతుందని తెలియజేసినారు ఇప్పటికైనా పోలీస్ వ్యవస్థ స్పందించి చట్టపరంగా అతనిపై కేసు నమోదు చేసి తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఈ అంశాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాన్ని నిర్మించి సీజే పై దాడికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేసేంతవరకు అతనిపై కేసు నమోదు చేసేంతవరకు కఠినంగా శిక్షి ంచేంతవరకు వదిలిపెట్టేది లేదని స్పష్టం చేసినారు ఇటువంటి పరిణామాలు మునుముందు చోటు చేసుకోకుండా ఉండాలి అంటే తక్షణం సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడికి పాల్పడ్డ వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో నెక్కొండ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఈదునూరి వెంకన్న మాదిగ, గ్రామ కమిటీ నాయకులు మాజీ సర్పంచ్ ఇడంపాక ప్రకాష్, స్వామి, చిన్న బాబు మాదిగ, సన్నీ మాదిగ రాజు మాదిగ మహేష్ మాదిగ బాబు మాదిగ సంపత్ మాదిగ నవీన్ మాదిగ కమల్ మాదగ అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని బుదవారం నర్సపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దిగబడి పట్ల అవగాహన కల్పించుకోవాలని, తక్కువ ఎరువులను వాడుతు అధిక దిగుబడులు వచ్చే విధంగా శాస్త్రీయ కోణంలో వ్యవసాయం చేయాలని, పంటకు పంటకు మధ్య డ్రాప్ హాలిడే చేస్తూ వ్యవసాయని కొనసాగించాలని తద్వార తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చు అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మార్కెటింగ్ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు సహకార సంఘం అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



# మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయండి

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ఈ నెల 24 న జరిగే గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ సమావేశం జయప్రదం చేయాలని మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ ముందుండి పని చేస్తున్నదన్నారు. గత రెండేళ్లుగా తాటి చెట్టు పై నుంచి ప్రమాదవషాత్తు కింద పడి తీవ్రంగా గాయపడిన, చనిపోయిన గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియా, నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. పెండింగ్ ఎక్స్ గ్రేషియా, పింఛన్లు, కాటమయ్య రక్షణ కవచాలు (కిట్లు )తదితర సమస్యల పరిష్కారం కోసం నిర్ణయాలు ఈ మహాసభలలో తీసుకోవడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో మోకుదెబ్బ జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకులు రాష్ట్ర కమిటీ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ కమిటీ రాష్ట్ర సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, మచ్చిక రాజు గౌడ్, నర్సంపేట పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారి గిరాగాని కిరణ్ గౌడ్, జర్నలిస్ట్ తాళ్లపెల్లి చంద్రమోళి గౌడ్, వేముల శ్రీనివాస్ గౌడ్, పోశాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కమిటీలకు శిక్షణ

నల్లబెల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త

నల్లబెల్లి మండల సమాఖ్య కార్యాలయంలో బుదవారం వరి ధాన్యం కమిటీలకు నిర్వహణ, మార్గదర్శకాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఆర్డీఏ డీపీఎం దాసు హాజరై మాట్లాడుతూ నిబంధనల ప్రకారం రైతు తెచ్చిన సన్న ధాన్యానికి (ఏ గ్రేడ్) క్వింటాలుకు 2389 రూపాయలు. దొడ్డు రకానికి (సీ గ్రేడ్) 2369 రూపాయలు గా ప్రభుత్వం వారు నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే ప్రతీ రైతు తాను తెచ్చే ధాన్యం తాలు, చెత్త, మట్టి లేకుండా, తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యాన్ని తీసుకు రావాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అందుబాటులో తగిన సౌకర్యాలు ఉండాలన్నారు. కేంద్రాలు అన్ని నీరు నిల్వకుండా ఉండేలా ఎగువ ప్రాంతం లో ఉండాలని, ఒక



ఎకరం కంటే ఎక్కువ విస్తీర్ణం లో ఉండాలి. మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని, తత్కాలిక టాయిలెట్ ఉండాలని, 3 ఫేజ్ కరెంట్ సౌకర్యం ఉండాలని, రవాణాకు సౌకర్య వంతంగా ఉండాలన్నారు. అలాగే ప్రతీ రైతు హార్వెస్టర్ తో కోయించినప్పుడు మెషిన్ యొక్క ఆర్పీఎం 18 నుండి 20 లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రతీ సెంటర్ లో మహిళలే తప్పకుండా నిర్వహించాలన్నారు. ప్రతీ రైతు తన యొక్క ధాన్యాన్ని తప్పకుండా ప్యాడీ క్లీనర్ ను ఉపయోగించి తాలు లేకుండా తూర్పార బట్టుకొని తేమశాతం 17 కు లోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది. అలాగే గోనె సంచులు కేంద్రం నుండి బయటకు ఇవ్వకూడదు. రైతు తన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకు వచ్చినప్పుడు మాత్రమే, ఆ ధాన్యానికి ఏఈవో వ్యవసాయ అధికారి టోకెన్ ఇచ్చిన తర్వాత మాత్రమే గోనె సంచులు ఇవ్వబడతాయి అన్నారు. సెంటర్ నిర్వాహకులు తప్పని సరిగా తగిన రికార్డులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కోశాధికారి మౌనిక, జిల్లా సమాఖ్య అధికారులు రజిత, సీసీలు యాకుబ్, సాంబయ్య, వెంకట్, కవిత, సుజాత, దుగ్గొండి, నల్లబెల్లి మండలాల ఏపీఎంలు ఈద రమేష్, కందిక సుధాకర్‌లు పాల్గొన్నారు.




# కార్తీక మాసం ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

నర్సంపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో నుండి కార్తీక మాసంలో ప్రముఖ శైవ క్షేత్రాలకు శ్రీశైలం, పంచారామాలు, అరుణాచలం, వేములవాడ ప్రయాణికులు కోరుకున్న పుణ్యక్షేత్రాలు 36 మంది భక్తులు ఉంటే బస్సు బుకింగ్ చేసుకునే సదుపాయం నర్సంపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 9989038476,9704644543నెంబర్లకు సంప్రదించగలరని డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి ఒక ప్రకటణలో కోరారు.

# వ్యాక్సినేషన్ ద్వారా దనుర్వాతాన్ని నిరోదించవచ్చు

దుగ్గొండి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



ప్రతి చిన్న పిల్లవాడికి వ్యాక్సిన్ వేయిస్తే దనుర్వాతాన్ని నిరోదించవచ్చునని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని మల్లంపల్లి ఉపకేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి పిల్లవాడికి వ్యాక్సిన్ పడేవిధంగా సిబ్బంది చేయాలన్నారు. పిల్లవాడికి వ్యాక్సిన్ వేయిస్తే ఎదుగుదల ఎక్కువగా ఉంటుందన్నారు. గ్రామాల్లో గర్భిణీస్త్రీల నమోదు తప్పకుండా చేయాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, ఏఎన్ఎం కోమల, ఆశా కార్యకర్తలు ఉన్నారు

# తండాల్లో విద్యుత్ స్థంబాల ఏర్పాటు

చెన్నారావుపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు గిరిజనతండాల్లో బుదవారం విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయించారు. గిరిజనులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలనే లక్ష్యంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక చొరవతో ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విద్యుత్ స్థంబాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. సీసీ రోడ్లు డ్రైనేజి నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. గ్రామంలో మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుచేరు రాజేందర్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, బాదావత్ పెద్దవీరు, ముత్యం భద్రయ్య, బాదావత్ బాలునాయక్, చందర్, తేజావత్ శివ, మల్లు బాలు, కిషోర్, ఖయాజ్, అశోక్, స్వామి, శివ, తదితరులు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

## ఛలో ఇందిరా పార్క్ విజయవంతం చేయాలి

భూపాలపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీసీ జేఏసీ ముఖ్యుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి ఛైర్మెన్ పైడిపెల్లి రమేష్ మాట్లాడుతు జస్టిస్ ఈశ్వరయ్య, ఐఏఎస్ చిరంజీవులు, డా. విశారాధన్ మహారాజ్ నాయకత్వం లో జరుగుతున్న బీసీ రిజర్వేషన్ 42!! బిల్లు ను 9షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ తో ఇందిరా పార్క్ జరుగుతున్న ధర్నా విజయవంతం చేయాలని జిల్లా లో ఉన్న బీసీ సంఘాల నాయకులకు, వివిధ కుల సంఘాల నాయకులు మరియు ఎస్సీ, యస్టి సంఘాల నాయకులకు విజ్ఞప్తి చేసారు. బీసీ జేఏసీ వర్కింగ్ ఛైర్మెన్ గట్ల రాజన్న, కన్వీనర్లు జోగు బుచ్చన్న, కో కన్వీనర్లు బర్ల గట్టయ్య,క్యాతరాజు సాంబమూర్తి, అమృత అశోక్, కో ఆర్డినేటర్ శేఖర్ నాని కమిటి సభ్యులు తాటికంటి రవి కుమార్, కొండపర్తి ఇస్తారీ, యాదండ్ల గటయ్య, యూత్ నాయకులు పూర్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిఎస్పి

టేకుమట్ల అక్టోబర్ 22 ప్రభాతవార్త:



టేకుమట్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను బుధవారం భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, స్టేషన్ లోని రికార్డులను, కేసు సిడి ఫైల్స్ ను పరిశీలించి. నేరస్తులతో వ్యవహ రించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి గ్రామంలో నిఘా వ్యవస్థను అటిష్టం చేయాలని గ్రామాలలో జరిగే సంఘవిద్రోహ చర్యలు ముందుగానే పసిగట్టి వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని స్థానిక ఎస్సై దాసరి సుధాకర్, పోలీస్ సిబ్బందికి తెలిపారు. అనంతరం టేకుమట్ల మండల కేంద్రంలోని చలి వాగు ప్రవాహిక ప్రాంతంలో ఏర్పాటు చేసిన సాండ్ చెక్పోస్ట్ ను తనిఖీ చేసి రిజిస్టర్, కూపన్లను పరిశీలించారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన, సహకరించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సిఐ మల్లేష్, టేకుమట్ల ఎస్సై దాసరి సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ మల్లయ్య, హోంగార్డ్ ముత్యాల మొగిలి తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి**

**కాటారం సిఐ నాగార్జున రావు**

**కోనంపేటలో పోలీసుల కార్డెన్ సర్చ్**

**వాహన పత్రాలు లేని వాహానాలు స్వాధీనం..**

మహాముత్తారం, అక్టోబర్ 22, ప్రభాతవార్త



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆకారం సీఐ నాగార్జున రావు అన్నారు. బుధవారం కాటారం సిఐ ఈ.నాగార్జున రావు ఆధ్వర్యంలో మహాముత్తారం మండలంలోని కోనంపేట గ్రామం నందు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, వారి బారిన పడకుండా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తల గురించి తెలియజేశారు. అదేవిధంగా రోడ్డు భద్రత గురించి, సీసీ కెమెరాల యొక్క ఉపయోగాలు గురించి, గుడుంబా, గంజాయి, గుట్కా సేవించడం వల్ల వచ్చే అనారోగ్యాల గురించి వచ్చే ఇబ్బందుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రజలు తమ సహకారాన్ని పోలీస్ శాఖకు అందించాలని కోరారు. గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు వెంటనే తెలియజేయాలని ఈ సందర్భంగా సిఐ కోరారు. కార్డెన్ సెర్చ్ నందు పోలీస్ వారు సరైన వాహన పత్రాలు లేనటువంటి వాహానాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. కార్యక్రమంలో కాటారం, కొయ్యూరు ఎస్సై లు రాజశేఖర్, వడ్లకొండ నరేష్, అడవి ముత్తారం ఎస్సై 2 జే. మహేష్, ఆర్ఎస్ఐ ఫిరోజ్, సివిల్, డిస్ట్రిక్ స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు టీజీఎస్పీ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## రోడ్డు దాటుతుండగా బస్సు ఢీ

గణపురం (భూపాలపల్లి), అక్టోబర్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి మంజూరు నగర్ కి చెందిన కూరాకుల రాజయ్య (60) రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయాడు. వివరాల్లోకి వెళితే... ఐదు రోజుల క్రితం కుందూరువల్లి హనుమాన్ దేవాలయం సమీపంలో ఉన్న డివైడర్ రోడ్డు దాటుతుండగా ఆర్టీసీ బస్సు అతివేగంగా వచ్చి రాజయ్యను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయనను కుటుంబసభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ మంగళవారం మరణించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. రాజయ్యకు ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు రాజు కుందూరుపల్లిలో, చిన్న కుమారుడు ఓదెలు మంజూరు నగర్ లో నివాసం ఉంటున్నారు. మృతి చెందిన రాజయ్య కుటుంబానికి భూపాలపల్లి ఆర్టీసీ డిపో అధికారులు ఆర్థిక సహాయం అందించాలని స్థానికులు కోరుతున్నారు.

## అప్పం కిషన్ ను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి, అక్టోబర్ 22, ప్రభాతవార్త



భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పం కిషన్ పుట్టిన రోజు సందర్భంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిషన్ నిండు నూరేళ్ల ఆయురు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జంతు శాస్త్ర విభాగాధిపతిగా ఆచార్య వై. వెంకయ్య

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవి ద్యాలయ జంతు శాస్త్ర విభాగ అధిపతి గా ఆచార్య వై.వెంకయ్యను రెండు సంవత్సరాల కాలానికి, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ప్రస్తుత విభాగ అధిపతి ఆచార్య షమితా పదవి కాలం పూర్తి కావటంతో ఈ ఖాళీ ఏర్పడింది. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య వై. వెంకయ్యను అభినందించారు.

## సెంట్రల్ ఇన్స్ట్రుమెంటల్ సెంటర్ బిల్డింగ్‌కు భూమిపూజ

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో రూ.3.5కోట్ల వ్యయంతో, రుసా నిధుల ద్వారా నిర్మించబోయే "సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ సెంటర్ బిల్డింగ్" కు వైస్ చాన్స్‌లర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ భవనం మొత్తం రెండు అంతస్తులతో నిర్మించబడనుండగా, ప్రతి అంతస్తు 6,786 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగి ఉంటుంది. రుసా నిధుల ద్వారా పొందిన ఆధునిక పరికరాలను ఈ భవనంలో ఏర్పాటు చేసి, విద్యా, పరిశోధన అవసరాలకు వినియోగించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ చిర్రారాజు, డాక్టర్ సుకుమారి, ఆచార్య ఎం.నవీన్, రుసా నోడల్ ఆఫీసర్ ఆచార్య మల్లికార్జున రెడ్డి, వివిధ డీన్‌లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, ప్రాజెక్ట్ అధికారులు, బోధనా బోధనేతర సిబ్బంది, టీజీఇడబ్ల్యుఐడీసీ డిప్యూటీ ఇంజనీర్ రామిశెట్టి రవీందర్, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యాపకుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయంలో జువాలజీ డిపార్ట్మెంట్లో పార్ట్ టైం అధ్యాపకునిగా పనిచేసి ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్న మెదుదుల తిరుపతి హఠాత్తుగా గుండెపోటు తో మరణించారు. ఈ విషయంపై బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ తిరునహరి శేషు బీసీల హక్కుల కోసం రాజ్యాధికార పార్టీ స్థాపించిన తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన తీన్మార్ మల్లన్న తిరుపతి కుటుంబానికి 20వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సహాయాన్ని రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, వరంగల్ జిల్లా కన్వీనర్ పెండల సంపత్, కాకతీయ విశ్వవిద్యాలయం పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. రాంబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవోజీ, ఎంబీసీ జేఏసీ చైర్మన్ డాక్టర్ పాలడుగుల సురేందర్ పాల్గొని తిరుపతి కుటుంబానికి భరోసానిచ్చారు. ఎస్సార్ పాఠశాలలో చదువుతున్న కుమారునికి ప్రతి సంవత్సరం 20వేల ఫీజులో రాయితీ ఇచ్చేందుకు పాఠశాల యాజమానులను ఒప్పించినట్లు డాక్టర్ శేషు తెలిపారు. చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక ఉద్యోగ భద్రత లేక బీసీ ఉద్యోగులు పార్ట్ టైం ఉద్యోగులుగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఎవరు అధైర్య పడద్దని బీసీలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని అన్నారు.

# కొమురంభీం నాయకత్వంలో గిరిజన తెగలు ఐక్య పోరాటాలు నిర్వహించారు

**-గిరిజన సామాజిక చైతన్య వేదిక అధ్యక్షుడు కిషన్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్22, ప్రభాతవార్త: నాటి బ్రిటిష్ పాలనతో పాటు హైద్రాబాద్ నిజాం రాజ్యంలో ఆదివాసి గిరిజనులకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన ధీరుడు కొమురంభీం అని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. కొమురంభీం జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు



అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొమురంభీం స్ఫూర్తితో నేటి తరాలు ఆదివాసిల హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని, ఆపరేషన్ కగార్ పేరుతో మోదీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు అటవీ సంపదను అప్పగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కొమురంభీం స్ఫూర్తితో ప్రజలు ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్మూర్తి, రామచంద్రం, వాసంఆనంద్, శ్రీధర్, శ్రీనివాస్, మధు, రామకృష్ణ, యాకయ్య, యుగందర్, వెంకన్న, రాంబాబు, నగేష్, వెంకటేష్ ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# బయ్యారంలో ఘనంగా కొమురంభీం జయంతి వేడుకలు

బయ్యారం, అక్టోబర్22, ప్రభాతవార్త:



తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ బయ్యారం మండల కమిటీ ఆధ్వర్యంలో కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదివాసి ప్రజా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ గత 50ఏళ్ల నుండి ఆదివాసీలకు చెందాల్సిన రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు దొడ్డిదారిన వచ్చిన వారికి దొచిపెట్టడం వలన నేడు నిజమైన ఆదివాసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. మా ఊర్లో మా రాజ్యం నినాదంతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలను పోడు భూముల నుండి దూరం చేస్తున్న అధికారుల నుండి మన హక్కులను కాపాడుకోవాలంటే మనం ఉద్యమించాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. నవంబర్3న ఐటిడిఏ ఏటూరు నాగారంలో జరిగే బహిరంగ సభకు ఆదివాసి సమాజం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసి చైర్మన్ వర్స ప్రకాష్, కమిటీ సభ్యులు రాజశేఖర్, పుల్లయ్య, రామనర్సయ్య, శ్రీను, రామారావు, కన్నయ్య, జంపన్న, ప్రశాంత్, నర్సయ్య, విజయ్, సూర్యనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గార్లలో ఘనంగా కొమురంభీం జయంతి వేడుకలు

గార్ల, అక్టోబర్22, ప్రభాతవార్త: కొమురంభీం జయంతిని పురస్కరించుకొని బుధవారం గార్ల మండలకేంద్రంలో కొమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక ఆశ్రమ హైస్కూల్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో నైజాం నవాబు ప్రభుత్వాన్ని ఎదిరించి రజాకర్ల సైన్యంతో విరోచితంగా పోరాడిన యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, వెంకన్న, రామచంద్రు, ఎల్లయ్య, రవి, రమణ, శోభారాణి, రమణ, రాముదొర, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

-డిగ్రీ కళాశాలలో...: కొమురంభీం జయంతిని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి నాగుర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసి ప్రజల కొరకు భూమికోసం, భుక్తికోసం, నిజాం పాలన నుండి ఆదివాసీల విముక్తి కోసం పోరాడి వీరమరణం పొందిన ఆదివాసి వీరుడు కొమురంభీం అని కొనియాడారు. అధ్యాపకులు డాక్టర్ ఎం.రామ్మోహన్‌రావు, డాక్టర్ చార్లీ, పున్నం చందర్, రాజేష్, సుందరయ్య, వీరన్న, స్వరూపరాణి, రామకోటేశ్వరరావు, మేఘన, అనూష, లావణ్య, అధ్యాపకేతరులు పద్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం సేకరణపై అవగాహన సదస్సు

**-మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు**

బయ్యారం, అక్టోబర్22, ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలో మండల ప్రత్యేక అధికారి అజ్మీర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో వరి ధాన్యం సేకరణపై ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్‌లకు నాణ్యతా ప్రమాణాల గురించి అవగాహన శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహశీల్దారు నాగరాజు, వ్యవసాయ అధికారి రాజుతో కలసి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ వానాకాలం సీజన్‌కి వరిధాన్యం కొనుగోలు విషయంలో మండలవ్యాప్తంగా కొనుగోలు చేసే అన్ని ఐకెపి, పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పిపిసి సెంటర్ల ఇంచార్జ్‌లకు, ట్యాబ్ ఆపరేటర్లు ఏ జాగ్రత్తలు తీసుకోవాలి, రైతులకు తగిన సదుపాయాలు చేయడం వంటి సూచనలు తెలియజేశారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2389/-, కామన్ గ్రేడ్ రూ.2369/-, ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. సన్నాలకు రూ.500/-బోనస్ ఇస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ముందస్తుగా టార్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాలని, సెంటర్‌లో కనీస వసతులు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే రైతులకు 17శాతం తేమ మించకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కేంద్రానికి ధాన్యాన్ని తీసుకరావాలని సూచించారు. వార్షాకాలం యూరియా పంపిణీ విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఏవో రాజుతో పాటు యూరియా పంపిణీ బృందాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడివో దైవదీనం, సీఐ రవికుమార్, ఎస్సై తిరుపతి, మైబుబి, సీతవో సురేందర్, ఏపిఎం తిరుమల సింగ్, ఏఈవోలు, ఇంచార్జ్‌లు పాల్గొన్నారు.

# వరిలో తెగుళ్ల ఉధృతి నివారణకు చర్యలు తీసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి రామారావు**

గార్ల, అక్టోబర్22, ప్రభాతవార్త:



వరి పంటలో దోమ, తెగుళ్ల నివారణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని గార్ల మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. బుధవారం మండలంలోని సత్యనారాయణపురంలో వరి పంట క్షేత్ర సందర్శన చేపట్టి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం వరి పొంట పొట్టదశలో ఉన్నందున దోమ పోటు నివారణకు పిమెట్రోజిన్ 0.5గ్రాములు/డైనోటెపురాన్ 0.4గ్రామ్స్/ డైనోటెపురాన్, పైమెట్రోజిన్ మిశ్రమ మందును 0.65గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి మొదలుభాగం తడిసేలా పిచికారి చేయాలని ఎక్కువ నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు ప్రొపైకోనాజో, ట్రైసైక్లోజోలు అనే మిశ్రమ మందును 1ఎం.ఎల్‌ను లీటరు నీటికి/సూడోమోనాస్ అనే జీవ నియంత్రణ శిలీంద్రాన్ని 5గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా తెగులు ఉధృతిని అరికట్టవచ్చన్నారు. తెగులు సంక్రమించిన పొలాల్లో నత్రజని తక్కువ మోతాదులో పోటాష్ ఎరువులతో కలిపి వాడాలని సూచించారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బయ్యారం, అక్టోబర్22, ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని ఇర్సులాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి ఏనుగుల బతుకమ్మ(80)అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే నెలలో గత క్రితం రైతు ప్రమాదంలో గాయపడిన సంపత్ కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ పరామర్శలో మాజీ ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు తాతా గణేష్, మండల ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, సత్యనారాయణ, లక్ష్మణ్, వెంకన్న, కవిత, శ్రీను, భద్రన్న, రామకోటి, కీర్తిఉదయ్, సంపత్ తదితరులు ఉన్నారు.

# రైలు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థికసాయం

బయ్యారం, అక్టోబర్22, ప్రభాతవార్త:



బయ్యారం మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ ఇల్లందు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు, రైజింగ్ సన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చెరుకుపల్లి నరేందర్ మండలంలోని ఇర్సులాపురం గ్రామానికి చెందిన కలికినేని సంపత్ గత నెల రైలు ప్రమాదంలో గాయపడగా అతన్ని పరామర్శించి ఫౌండేషన్ తరుపున ఆర్థిక సాయాన్ని అందించి భరోసా కల్పించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు ఏనుగుల ఐలయ్య తల్లి బతుకమ్మ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట ఫౌండేషన్ మండల అధ్యక్షుడు నీలారపు సతీష్, ఉపాధ్యక్షులు రావుల సందీప్, రసమళ్ల అనిల్, మంద నాగరాజు, నీలారపు సంపత్, కీర్తి ఉదయ్, ఆకుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కేయూకు పూర్వవైభవం తీసుకొద్దాం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 22 ప్రభాతవార్త : పూర్వ విద్యార్థులు ప్రభుత్వ సహకారంతో కేయూ కు పూర్వవైభవరపూర్వ విద్యార్థులు, ప్రభుత్వ సహకారంతో కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ వైభవాన్ని తీసుకోని వద్దాం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన, ఆగష్టు నెలలో 19 నుంచి 21 మధ్య నిర్వహించిన తెలంగాణసైన్సు కాంగ్రెస్ విజయవంతం సందర్భంగా, సెనెట్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగుల ను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతిష్టాత్మక మూడురోజుల తెలంగాణసైన్సు కాంగ్రెస్ విజయవంతంలో ప్రతి ఒక్కరి సమిష్టి కృషి ఉందన్నారు. తెలంగాణ సైన్సు కాంగ్రెస్, స్నాతకోత్సవములతో కాకతీయ విశ్వవిద్యాలయం ఏదైనా సమావేశం నిర్వహించగలదనే నమ్మకాన్ని కలిగించారన్నారు. తెలంగాణ అకాడమి అఫ్ సైన్సు బాధ్యులు ఆచార్య ఎస్. ఎం రెడ్డి, ఆచార్య సంజీవరెడ్డి, ఆచార్య లక్ష్మారెడ్డి, ఆచార్య రవీందర్, ఆచార్య సారంగపాణితో పాటు లోకల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆచార్య బి.వెంకటరాంరెడ్డి తమ అనుభవాలు పంచుకున్నరు, ఈ కార్యక్రమం లో వివిధ కమిటీల బాధ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణా సైన్సు కాంగ్రెస్‌కు సంబందించిన సంగ్రహణ వివరణ పుస్తకం" వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి అతిథుల చేతుల మీదగా ఆవిష్కరించారు.

## వరి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం

ఇనుగుర్తి అక్టోబర్ 22 (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశం సంబంధిత శాఖ అధికారులతో నిర్వహించారు ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరైన విధంగా ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని ధాన్యం పూర్తిగా ఆరబెట్టుకున్న తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారుఈ సమావేశంలో తాసిల్దారు తరంగిణి,ఎంపీడీవో పార్థసారథి,స్థానిక ఎస్సై జి కరుణాకర్,ఎంఈఓ భూక్య మహేందర్,ఏవో భాస్కర్,సెంటర్ ఇన్చార్జులు,రైస్ మిల్లర్లు, గ్రామ పాలన అధికారులు,వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీస్ శాఖ,ఐకెపి,సొసైటీ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

ఇనుగుర్తి అక్టోబర్ 22 (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి శోభన్ బాబు బుధవారం కంప్యూటర్ వితరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో 7, 8 వరకు చదివానని ఇక్కడ చదివిన నేను ఎంతో ఉన్నతంగా ఎదిగానని చదివిన పాఠశాలకు నా వంతు సేవ చేయాలని తలంపుతో కంప్యూటర్ వితరణ చేసినట్లు తెలిపారు విద్యార్థులు విద్యను అభ్యసించి పాఠశాలకు



తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు మీరు కూడా ఉన్నత స్థాయికి చేరిన తర్వాత చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జే రూపా రాణి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచే కంప్యూటర్ విద్య ఆవశ్యకత గురించి వివరించారు కంప్యూటర్ విద్య వలన విద్యార్థులలో ప్రాథమిక దశ నుంచే వేగం కచ్చితత్వం అలవడుతుందన్నారు అలాగే ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని మీరు కూడా బాగా చదివి ప్రయోజకులై ఈ పాఠశాలకు సేవ చేయాలని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో గంజి రాజేందర్ రెడ్డి,గుండ్రపల్లి దేవేందర్,దార్ల భాస్కర్,గండు లక్ష్మణ్,వీరేశం, మధు,యాకయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు సబ్సిడీపై పనిముట్లు : ఏ ఓ

నరసింహుల పేట అక్టోబర్ 22 ప్రభాత వార్త



రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని వ్యవసాయ పరికరాలు బ్యాటరీ చేతి పంపు స్పేర్ పంపు బ్రష్ కట్టర్స్ ఇట్టి పనిముట్లు ఎస్సీ ఎస్టీ రైతులకు మరియు జనరల్ మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీ ఇతరులకు 40 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతుందని కావలసిన రైతులు ఈనెల 25 లోపు సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తు నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు.

## క్రీడలతో ఆరోగ్యం సాధ్యం...

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి....

తొర్రూరు అక్టోబర్ 22 ప్రభాతవా

క్రీడలతో మానసిక శారీరక, ఆరోగ్యం సాధ్యమని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మండలంలోని చర్లపాలెం గ్రామంలో నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ ఐ జోనల్ స్థాయి



కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలు ముగిశాయి.క్రీడల నిర్వహణకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.1.30 లక్షలు విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.... క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని, నిత్యజీవితంలో క్రీడలను భాగంగా చేసుకోవాలని కోరారు. క్రీడల్లో పాల్గొనే వారి ఆలోచనా సామర్థ్యం మెరుగ్గా ఉంటుందని తెలిపారు. యువకులు, విద్యార్థులు సామాజిక మాధ్యమాల కు బానిస కావద్దని, ప్రతిరోజు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. పలు క్రీడల్లో రాణిస్తే విద్యా, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. క్రీడలతో మానసిక, శారీరక ఆరోగ్యం సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని రూపొందించి క్రీడలకు ప్రాధాన్యమస్తుందని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ఖోఖో పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్.జి.ఎఫ్ అండర్ – 17 విభాగంలో బాలుర జట్టుకు జరిగిన జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం పొందిందని హుజురాబాద్ మండల ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తెలిపారు. కాగా ప్రథమ స్థానం మానకొండూర్ మండలం జట్టు పొందింది. ఈ పోటీలో అనంతరం ఈ జట్ల నుండి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తారు.

## ఆ విప్లవ యోధుడు కొమరం భీమ్

ఇనుగుర్తి అక్టోబర్ 22 (ప్రభాతవార్త

జల్, జంగల్, జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం పోరాటం చేసిన విప్లవ యోధుడు కొమురం భీమ్ అని పలువురు నాయకులు కొనియాడారు కొమురం భీమ్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం వారి చిత్రపటానికి పూలమాల వేసి ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు వారి పోరాట చరిత్ర నిత్య స్ఫూర్తి, కొమురం భీమ్ ఆశయ సాధనకు ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు అనంతరం మండల కేంద్రంలోని వద్దిరాజు వెంకటనారాయణ మెమోరియల్ పార్కులో దిశ కమిటీ మెంబర్ గా ఎన్నికైన మండల కేంద్రానికి చెందిన గుజ్జునూరి బాబురావు ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దీకొండ వెంకన్న,చిన్నాల కట్టయ్య ,పప్పుల వెంకన్న,బేతమల్ల చంద్రయ్య,జాటోత్ హరిచంద్ నాయక్,గండు నాగయ్య,పింగిలి శ్రీనివాస్,దార్ల భాస్కర్,రాము సలీం, తదితరులు పాల్గొన్నారు



తొర్రూరు వార్త

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాల

నేలకొండపల్లి, అక్టోబర్ 22 (ప్రభాతవార్త:

ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన పలువురి మృతిని పురస్కరించుకొని ఆయా బాధిత కుటుంబాలను బుధవారం పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి పరామర్శించి మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఇటీవల బుద్దారం గ్రామానికి చెందిన కొండపల్లి వెంకటమ్మ (ఇంద్ర), ముజ్జుగూడెం గ్రామానికి చెందిన నూకల మాణిక్యం,



రాజేశ్వరపురం గ్రామానికి చెందిన కుమ్మరి యల్లయ్య, కట్టుకాచారం గ్రామానికి చెందిన కోటి లక్ష్మమ్మ, పైనంపల్లి గ్రామానికి చెందిన రచ్చ కోటయ్య మృతి చెందారు. ఆయా బాధిత కుటుంబాల ఇళ్ళకు పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి వెళ్ళి మృతుల చిత్రపటాల వద్ద పూలు జల్లి నివాళులు అర్పించారు. ఆయా బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి, మనో ధైర్యాన్ని కల్పించారు. అలాగే, సదాశివపురం గ్రామం నందునూతన ఓణీల అలంకరణ, పంచెకట్టు వేడుకల్లో కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ ల అధ్యక్షులు నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండలం కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, షేక్. హుస్సేన్, శాఖమూరి సతీష్, నెల్లూరి లీలాప్రసాద్, నంబూరి సత్యనారాయణ, వాగంటి మధుసూదనరావు, అనగాని నరసింహారావు, కమదన ప్రవీణ్, పగిడికత్తుల రాంబాబు, లింగం యలమంద, దండా రంగయ్య, జటంగి వెంకన్న, కొరాది ప్రసాద్, కాసాని వెంకటేష్, సోషల్ మీడియా అధ్యక్షుడుమాదాసు ఆదాం, సోడేపొంగు ప్రశాంత్, కిషోర్, పగిడికత్తుల వినయ్ తదితరులుపాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడి

నేలకొండపల్లి,అక్టోబర్ 22 (ప్రభాతవార్త:

ఈనెల 26వ తేదీన నూతక్కి గంగాధరరావు (ఎన్టీఆర్) ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు జరుగనున్న ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎన్టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనం నందు ఎన్టీఆర్ ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో వాతావరణ మార్పులతో పాటు కలుషిత ఆహారంతో ప్రజలు క్యాన్సర్ తో పాటు అనేక రోగాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ తో పాటు యువత మాదక ద్రవ్యాల అలవాటుతో క్యాన్సర్ బారిన పడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తు!!న్నవిధానాల ఫలితంగా అధునాతన వైద్య సేవలు అందక అనేక మంది క్యాన్సర్ బాధితులు సకాలంలో వైద్య సేవలు అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.

## పూలే విగ్రహాన్ని కూల్చిన వారిని శిక్షించాలి

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

వరంగల్‌లోని ఊర్సు ప్రాంతంలో మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాన్ని కూల్చిన దుండగులను కఠినంగా శిక్షించాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర నాయకుడు పెదకాసు కుమారస్వామి, బిసిజెఎసి మండల చైర్మన్ చీర భిక్షపతి, కన్వీనర్ కట్ల విష్ణులు డిమాండ్ చేసారు. బిసి వ్యతిరేకుల ఈ దుశ్చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అణగారిన కులాలకు విద్యనందించేందుకు ఎంతో కృషి చేసిన పూలే విగ్రహాన్ని కూల్చివేయడం బిసి సమాజాన్ని కించపరచడమేనన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా కూల్చిన విగ్రహం స్థానంలో కొత్త విగ్రహం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేసారు.

## మహనీయుల జయంతి వేడుకలు

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

మహనీయులుగా చరిత్రలో నిలిచిన ఆదివాసీ పోరాట యోధుడు కొమురంభీం, గిరిజన వెనకబడిన తరగతుల వారికి గురుకులాలు ఏర్పాటు చేసిన ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్‌ల జయంతి వేడుకలను సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఎస్టీ బాలుర ఆశ్రమోన్నతపాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వీరిద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజానికి వీరందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యయన వేదిక నాయకులు మొకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, ఉపాధ్యాయులు కల్తి పాపయ్య, మల్లయ్య, బాల్య, యశోద, స్వరూప, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సుధాకర్, కృష్ణ, తిరుపతి, రమేష్, మోహన్, సుశీల, రవీందర్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని బేతంచర్ల గిరిజన పాఠశాలలో హెచ్ఎం ముయ్యబోయిన వెంకన్న ఆధ్వర్యంలో కూడా కొమురంభీం, ఎస్ఆర్ శంకరన్‌ల జయంతి వేడుకలను నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిఆర్‌పి జితేందర్, ఉపాధ్యాయులు రేగ సాంబయ్య, సుంచ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## మీడియాకు బెదిరింపులు సరికాదు

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

ప్రజాస్వామ్యంలో నాల్గవ స్థంభంగా ఉన్న మీడియాపై దాడులకు, బెదిరింపులకు పాల్పడడం సరైంది కాదని టియుడబ్ల్యుజె ఐజెయు గూడూరు మండలశాఖ అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం అన్నారు. వరంగల్‌లోని



నమస్తే తెలంగాణ దినపత్రిక కార్యాలయంపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. సమాజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలపై వార్తలను అందించే స్వేచ్ఛ పత్రికలకు ఉందని, ఒకవేళ వ్యతిరేక వార్తలు వస్తే వాటికి ఖండనలు ఇవ్వడం లేదా వివరణలు ఇవ్వడం చేయాలి తప్ప రాజకీయపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు మీడియాపై బెదిరింపులకు, దాడులకు ప్రజాస్వామ్యంలో చోటు లేదన్నారు. దాడులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా భాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## నేడు అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష

*గూడూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త*

మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ ఈనెల 23న సమీక్ష నిర్వహించనున్నారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. సమావేశానంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేస్తారని తెలిపారు.

## కీచక ఉపాధ్యాయునిపై సస్పెన్షన్ వేటు..

### ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ డాక్టర్ శ్రీజ

*కూసుమంచి, అక్టోబర్ 22 (ప్రభాతవార్త) :*

పాఠశాల విద్యార్థినీలకు విద్యాబోధన చేయకుండా, తాకరాని చోట తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయునిపై విద్యాశాఖ అధికారులు ఎట్టకేలకు చర్యలు తీసుకున్నారు. కూసుమంచి మండలంలోని నరసింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో జీ.వీరయ్య అనే ఉపాధ్యాయుడు వికృత చేష్టలతో విద్యార్థినీల పై లైంగిక వేధింపులకు పాల్పడిన విషయం పలు పత్రికలలో ప్రచురితం కాగా, విచారణ చేపట్టిన మండల విద్యాశాఖ అధికారి జిల్లా అధికారులకు విచారణ అంశాలు తెలపగా తీవ్రంగా పరిగణించిన జిల్లా విద్యాశాఖ అధికారిణి డాక్టర్ శ్రీజ విచారించి వెంటనే సదరు ఉపాధ్యాయుడు పై సస్పెన్షన్ వేటు వేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

*ప్రభాతవార్త వాజేడు*

ఆదివాసీల ఆరాధ్య దైవం కొమరం భీమ్ జయంతి వేడుకలను ఆదివాసి ఐక్య సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో మూలవాసులైన ఆదివాసులు సహజ సిద్ధంగా జీవనాన్ని సాగిస్తున్నారు అటవీ ప్రాంతంలో ఉండే పండ్లు పలాలు,గడ్డలు,ఆకులు, అలములు ,తింటూ జీవించే



జాతులపై నిజాం ప్రభుత్వం ఆంక్షలు విధించింది, ఆంక్షలు విధించడమే కాక భూములు లాక్కోవడం పన్నులు ఎక్కువ మొత్తంలో విధించడం, పండించిన పంటలను దౌర్జన్యంగా లాక్కోవడం వంటి దుర్మార్గమైన చర్యలతో ఆదివాసీల బ్రతుకులు శిథిలమైపోయాయినప్పుడు మొదలైన జల్ జమీన్ జంగిల్ కొమరం భీమ్ ఉద్యమం నేటి తరం వరకు ఉద్యమం కొనసాగుతూనే ఉందని ఆదివాసీలు అన్యాయానికి గురవుతూనే ఉన్నారు. ఆదివాసుల హక్కులు చట్టాలు దశాబ్దాల కాలాలపాటు నిర్వీర్యం అవుతూనే ఉన్నాయి. ఆదివాసుల ఐక్యంగా పోరాడి ఉద్యమ చేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల బ్రతుకులు మారేది ఎప్పుడు,ఆదివాసి జాతులు స్వేచ్ఛగా జీవించేది ఎప్పుడు అంటూ ఆదివాసి ఐక్య సంఘాల నాయకులు పాయం జానకిరావు, దెబ్బకట్ల సుమన్, సిద్ధబోయిన సర్వేశ్వరరావు, బోదేబోయిన సురేష్ ,తల్లడి నాని బాబు, డాక్టర్ కొమరం మహేందర్ నాయకులు ప్రభుత్వాలపై ఆక్రోషించారు . పాలక ప్రభుత్వాలు ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతం అడ్మినిస్ట్రేషన్ పూర్తిగా ఇంప్లిమెంటేషన్ చేస్తే ఆదివాసి హక్కులకు, ఆదివాసీల చట్టాలకు, 8రక్షణగా ఉంటూ ఆదివాసీల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందని ఆదివాసి మేధావులు, ఆదివాసి నాయకులు, ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేప లక్ష్ మ్రణ్, తొర్రెం సంతోష్,కార్యక్రమంలో తొర్రెం సంతోష్, చాప లక్ష్ మ్రణ్, పాయం వేణు, సమ్మయ్య, నరసింహమూర్తి, తల్లడి నాని బాబు తదితరులు ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

## కొండబాల వెంకట శ్యాంసుందర్ చిత్రపటానికి పలువురు నేతలు నివాళులు.

*తిరుమలాయపాలెం అక్టోబర్ 22 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన కొండబాల వెంకట శ్యాంసుందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. బుధవారం ఆయన దశ దిశ దినకర్మలకు పలువురు నేతలు హాజరైన ఘనంగా నివాళులు అర్పించారు. వాళ్ల అర్పించిన వారిలో.. సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య మధిర మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు వనమా వాసు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నామ ప్రసాద్లు హాజరై కొండబాల వెంకట శ్యాంసుందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారితోపాటు పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు.






## మా బడి తెరిపించండి సారు

*గంగారం అక్టోబర్ 22,ప్రభాతవార్త*

గంగారం మండలంలోని మామిడిగూడెం గ్రామంలో గత సంవత్సరం , నుండి మా స్కూల్ లో టీచర్స్ లేకపోవటం వలన గ్రామం లోని పిల్లలు



రోడ్ల వెంబడి మరియు కూలి పనులకి చిల్లర ఆవారాగ తిరుగుతూ మంచి భవిష్యత్ ను కోల్పోతున్నారు ,అని మామిడిగూడెం గ్రామ ప్రజలు బుధవారం మహబూబాబాద్ డీఈఓ ను ,కలసి వినతిపత్రం అందజేస్తూ మా స్కూల్ ను, రీ ఓపెనింగ్ చేసి మా స్కూల్ కి ఉపాధ్యాయులను ను నియమించి మా పిల్లల చదువు భవిష్యత్ కి కొత్త పునాదులు వేయాలని గ్రామ ప్రజలు డీఈఓ ను కోరారు

## గంగారంలో కొమురం భీం జయంతి

*గంగారం, అక్టోబర్22, ప్రభాతవార్త,*

గంగారం లో ఆదివాసీ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కొమురం భీం 125వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కొమురం భీం చిత్ర పటానికి పూలమాలతో



నివాళులు అర్పించారు. ఎటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు సువర్ణపక పాపారావు మాట్లాడుతూ కొమురం భీం ఆదివాసీల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడని ఆయన చూపిన మార్గంలో నడిచి గిరిజన సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కొమురం భీం జయంతిని ప్రతి సంవత్సరం ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలోఆదివాసీ ఉద్యోగ సంఘాల నాయకులు ముడిగ రామచందర్,చుంచ శ్రీనివాస్ చుంచ మహెందర్,ఇర్ప బుచ్చి రాములు జెజ్జరి లక్షి మ్రనర్సు, జెజ్జరి వెంకటేశ్వర్లు, ఈసం నాగేశ్వరరావు,ముడిగ సుధాకర్ ఈసం నరేష్, మాజీ ఉప సర్పంచ్ భూర్క శ్రీరాములు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### పి.డి. ఎస్ .యుజిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్

*నేలకొండపల్లి, అక్టోబర్ 22 ప్రభాతవార్త:*

విద్యార్థులు, విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పి.డి. ఎస్ .యుజిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ డిమాండ్ చేసారు. బుధవారంనేలకొండపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు పి.డి.ఎస్. యు సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూనేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చుట్టు పారి గోడ నిర్మించాలని అన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ పోస్ట్ ను వెంటనే భర్తీ చేయాలని ఆయన చెప్పారు. అపరిష్కృతంగా ఉన్న కళాశాల సమస్యలతో పాటు ప్రభుత్వ హైస్కూల్లో ఉన్న సమస్యలు, విద్యార్థుల సమస్యలను కూడా తక్షణం పరిష్కరించాలని ఆయన అన్నారు.

# ఆకాశదీపం ఆవిష్కృతం

**కార్తీక మాసంలో దీపాన్ని దర్శించడం సర్వ సౌభాగ్యం**

మహాదేవపూర్, అక్టోబర్ 22, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ ముందు భాగంలో ఉన్నటువంటి ధ్వజ స్తంభానికి ఆకాశ దీపాన్ని బుధవారం ఆవిష్కృతం చేశారు. ఉప ప్రధాన అర్చకులు పనకంటి పనింద్ర శర్మ మాట్లాడుతూ.. పవిత్రమైన కార్తీక మాసంలో భక్తులు ఆకాశదీపం వెలిగించడం ద్వారా అంధకారం నివృత్తమవుతుందని, పితృదేవతలు తృప్తి చెందుతారని అన్నారు. కార్తీకమాసంలో దీపం వెలిగించడం, దీప దానం చేయడం దీపాన్ని దర్శించడం, సర్వ సౌభాగ్యం అని వారు తెలిపారు. ఆకాశ దీపాన్ని దర్శించడం ద్వారా సర్వసంపత్తులు అష్టైశ్వర్యాలు కలుగుతాయని,అన్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రావణ్ శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క**

కొత్తగూడ, అక్టోబర్ 22, ప్రభాత వార్త



అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. కొత్తగూడ మండలంలో రూ. 26 కోట్ల ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు బుధవారం ఆమె శంకుస్థాపన చేశారు. గత పది సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగుతున్నదన్నారు. ఇందులో భాగంగా కొత్తగూడ గంగారం మండలాల అభివృద్ధికి కూడా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రంలో రూ. 12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సెంటర్ లైటింగ్ పనులను అంబేద్కర్ సెంటర్ వద్ద మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత ప్రజారోగ్యం దృష్ట్యా కొత్తగూడలో రూ. 13.50 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. అంతకుముందు కొమరంభీమ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీతక్క కొమరం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆదివాసుల కొరకు అనునిత్యం పోరాడిన బిర్స ముండ విగ్రహాన్ని ప్రతి చోట ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 11 మందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. పొగుళ్లపల్లిలో పి ఏ సి ఎస్ మొక్కజొన్న కేంద్రాన్ని చైర్మన్ దేశి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. గుండంపల్లి గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో , ఎస్పీ రామ్నాథ్ కేకన్, ఆర్డీఓ కృష్ణవేణి, తహసిల్దార్ రాజు, ఎంపీఓ రామకృష్ణతో పాటు ఇంజనీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెహికల్ ఇన్స్పెక్టర్ ఆకస్మికతనికి

భీమదేవరపల్లి అక్టోబర్ 22 ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో హనుమకొండ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. బుధవారం రోజున ముల్కనూర్ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వెహికల్ ఇన్స్పెక్టర్ కావ్య తన సిబ్బందితో ఆకస్మిక తనిఖీ చేపట్టి సరియైన పత్రాలు లేని వాహనాలను కేసు నమోదు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పత్తి రైతు కుదేలు

**ఎకరాకు 2 క్వింటాళ్ల పత్తి ఉత్పత్తి**

**లబోదిబోమంటున్న రైతన్నలు**

**పంటల బీమా వర్తింపచేయాలని డిమాండ్**

చిట్యాల, అక్టోబర్ 22 ప్రభాతవార్త:



రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికందకుండా పోయాయి. తీవ్ర వర్షా బావ పరిస్థితుల వల్ల ఎకరాకు 15 నుండి 20 క్వింటాళ్ల పత్తి పంటను తీయాల్సిన రైతులు ఎకరాకు 2 క్వింటాళ్ల పత్తి రావడంతో రైతన్నలు తీవ్ర నష్టానికి గురవుతున్నారు. మిర్చి పంటలు ఆశాజనకంగా లేకపోవడం వల్ల రైతన్నలు కుదేలు అవుతున్నారు. గత రెండేళ్లుగా రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు సరి అయిన ధరలు లేక రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయారు. అయితే గత ఏడాది ఉత్పత్తి చేసిన పత్తి రైతులకు లాభాలు లేకపోయినా పెట్టిన పెట్టుబడులు వచ్చాయని తెలిసింది. అయితే ఈ ఏడాది వర్షాకాలం సీజన్ లో వరుసగా కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్ర నష్టాన్ని కలిగించాయని రైతన్నలు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే మండలంలోని రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా రైతులు వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి పంటలను అత్యధిక విస్తీర్ణంలో సాగు చేస్తూ ఉంటారు. మండల వ్యాప్తంగా పత్తి పంటలను సుమారుగా 16550 ఎకరాల్లో సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారుల అంచనా, అలాగే మిర్చి పంటలను 950 ఎకరాల్లో సాగు చేసినట్లు అధికారుల వద్ద ఉన్న నివేదిక. గత ఏడాది ఉత్పత్తి చేసిన మిర్చి పంటలకు ధరలు లేక రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. ఈ ఏడాది మిర్చి పంటల విస్తీర్ణాన్ని తగ్గించి, పత్తి పంటల విస్తీర్ణాన్ని పెంచారు. అయితే వర్షాకాలం సీజన్ లో కురిసిన భారీ వర్షాలు, అల్పపీడనం వల్ల కురిసిన వర్షాలకు పత్తి పంటలు చేతికి అందే సమయంలో పంటలు నష్టపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నేపథ్యంలో పంట రుణాల సందర్భంగా వివిధ బ్యాంకులు పంటల భీమా పథకం కింద రైతుల డబ్బులను ఇన్సూరెన్స్ చేయించారు. అతివృష్టి వల్ల పంటలు నష్టపోయిన రైతులకు పంటల భీమా వర్తింపజేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. తడిసిన పత్తిని మార్కెట్లోకి తీసుకువెళ్తే వ్యాపారస్తులు ససే మీరా అంటున్నారని రైతులు వాపోతున్నారు. రైతుల దుస్థితిని పరిశీలించి, జిల్లా మండలాధికారులు పంటల బీమా వర్తింపజేసి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. లేనియెడల తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటలు సాగు చేసిన వారికి పెట్టుబడి కూడా రాకుండా పోయిందని రైతన్నలు వాపోతున్నారు. వరుసగా కురిసిన వర్షాలకు పత్తి పంటలు పూత కాత లేకుండా చెట్లు నిలిచిపోయాయని, వరదల వల్ల నీరు నిలిచి, తెగుళ్ల బారిన పడినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల దుస్థితిని ఆకలింపు చేసుకొని పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని వేడుకుంటున్నారు .

# మొక్కలను కంటికి రెప్పలా కాపాడుకోవాలి

**ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచన**

**ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్**

వెంకటాపూర్ ,(రామప్ప) ప్రభాతవార్త ;



ప్రతి నర్సరీలో మొక్కలను కంటికి రెప్పలా చిన్న పిల్లలాగా చూసుకోవాలని ములుగు అడిషనల్ డిఆర్డిఓ కృపాకర్ అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని 10 గ్రామపంచాయతీలలో నర్సరీలలో మొక్కలను పరిశీలించారు. ప్రతి గ్రామంలో పెద్ద మొక్కలు ఎన్ని ఉన్నాయి చిన్న మొక్కలు ఎన్ని ఉన్నాయి? హోమ్ సీడ్ ఎన్ని ఇచ్చారు, ఎవెన్యూ ప్లాంటేషన్కు ఎన్ని మొక్కలు పెట్టారు వాటిపైన పంచాయతీ కార్యదర్శులను ,ఫీల్డ్ అసిస్టెంట్లను అడిగి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ డి ఆర్ డి ఓ కృపాకర్ మాట్లాడారు.వెంకటాపూర్ ,ఎల్లారెడ్డిపల్లి ,నల్ల గుంట ,లక్ష్మీ దేవి పేట, నరసింగాపూర్,లక్ష్మీ పురం ,బూరుగుపేట, ఆదవిరంగాపూర్ ,మల్లయ్య పల్లి, చక్రవర్తి పల్లి గ్రామాలలో ప్రతి నర్సరీని పరిశీలించానని తెలిపారు. ఈ నర్సరీలలో మొక్కలను షిఫ్టింగ్, గ్రేడింగ్ తోపాటు వచ్చే సంవత్సరంలో ఏమైనా మొక్కలు పనిచేస్తాయి లేదా అని పరిశీలించాను అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉపాధి కూలీలందరికీ ఈకేవైసీ చేయించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. వారి వెంట ఏపీవో మాలో రాజు, ఈసీ జనగం సురేష్, టి ఏ సురేష్, ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు నాగరాజు, రమేష్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

# కాకతీయుల కళా వైభవంకు నిలువెత్తు నిదర్శనం రామప్ప

**ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా**

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ;



వరంగల్ కాకతీయుల కళా సంపదను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ , నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ ఆపరేషన్ శ్రీ టి . మధుసూదన్ పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటాపూర్ . మండలం పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ ఇరువురు మాట్లాడుతూ చా రిత్రక, సంస్కృతి సంప్రదాయాలు అలనాటి వైభవాన్ని కళాత్మక శిల్పాలతో కళ్లకు కట్టినట్లు నిర్మించారని అన్నారు . ఈ అద్భుత కట్టడానికి యునెస్కో గౌరవం దక్కిందని ఈ సందర్భంగా తెలిపారు . రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు . సంస్కృతి, సంప్రదాయాలు, జీవన విధానం, సాంకేతిక పరిజ్ఞానం ఇతిహాసాలు చరిత్ర ఇలా ఎన్నో అంశాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. జీవకళ ఉట్టిపడే ఇక్కడి శిల్పకళాకృతుల సౌందర్యానికి మంత్రముగ్ధులు కావాల్సిందే అని కితాబు నిచ్చారు . రాతి స్తంభాలకు సన్నని ధారం, వెంట్రుక పట్టే రంధ్రాలు ఉండటం విశేషమని అన్నారు . ఆలయం అంతా చీకటిగా ఉన్నా గర్భగుడిలోని రామలింగేశ్వరుడి (శివలింగం) వద్ద వెలుతురు ఉంటుందని గైడ్ వివరించారని చెప్పారు . రామప్ప చెరువులో బోటులో విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఎన్పీడీసీఎల్ డి .ఈ లు సదానందం , భాస్కర్, ఏ ఎస్ కళ్యాణ్ శేఖర్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.